VISALAANDHRA VIJAYAWADA Phone No. 376.

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

706098

సంపుటి 7 * విజయవాడ మంగళవారం భాద్రపదం 25-1880 [సెప్టెంబరు 16-1958] * సంచిక 178

దేశంలో జలమార్గాల అభివృద్ధికి సూచనలు

గోఖలే కమిటీ తాత్కాలిక నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

దేశంలో జలమార్గాలను అభివృద్ధి చేసేందుకు సూచనలు చేయడానికి నియమించబడిన గోఖలే కమిటీ తన తాత్కాలిక నివేదికను సమర్పించినదని నేడు లోక్‌సభలో రవాణా, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ రాజబహదూర్ ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఆ నివేదికను సభాపతికి ఎప్పుడు సమర్పించాలో ప్రభుత్వం తరువాత నిర్ణయిస్తుందని కూడా ఆయన చెప్పారు.

సీతారామ్ మైకా గనికార్మికుల సమ్మె-మరికొన్ని అరెస్టులు

గూడూరు, సెప్టెంబరు 15

సీతారామ్ మైకా గని కార్మికుల సమ్మె ఆరంభించి నేటికి 5 రోజులయింది. శాంతియుతంగా పికెటింగ్ చేస్తున్న మూగా పాపమ్మ, పసుపులేటి ఈశ్వరమ్మ, మొగలీ బీబీ జాన్, ధామిశెట్టి శ్రీరాములు అనే నలుగురు కార్మికులను నేడు పోలీసులు అరెస్టు చేశారు.

"గుత్త పత్రికాధిపతులపై పోరాటంలో ప్రజలు తోడ్పడాలి"

ఆంధ్రప్రదేశ్ పాత్రికేయుల తృతీయ మహాసభలో శ్రీ జె. పి. చతుర్వేది విజ్ఞప్తి

ప్రజోద్యమాల వార్తలను పత్రికాధిపతులు అణగద్రొక్కుతున్నారని వివరణ

విజయవాడ, సెప్టెంబరు 14

కొద్దిమంది పెట్టుబడిదారులు స్వేచ్ఛాసాధనమైన పత్రికలను తమ గుప్పెట్లో పెట్టుకొని, పత్రికాస్వేచ్ఛకు తీరనిప్రమాదం తెచ్చిపెట్టుతున్నారనీ, ఈ గుత్త పత్రికాధిపతులకు వ్యతిరేకంగా పాత్రికేయులతోపాటు ప్రజలు కూడా కలసి పోరాడాలని అఖిలభారత పాత్రికేయుల సంఘాధ్యక్షులు శ్రీ జె. పి. చతుర్వేదిగారు నేడిక్కడ విజ్ఞప్తిచేశారు.

పత్రికా రచయితల సమస్యలు సమాజాని కంతటికీ సంబంధించిన సమస్యలన్న విషయం ప్రజలు గుర్తించాలని శ్రీ చతుర్వేదిగారు నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ పాత్రికేయుల తృతీయ మహాసభ అధ్యక్షస్థానంనుంచి ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఈ మహాసభను ఆంధ్ర శాసనసభ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రారంభించారు

కుమారి జాలజారి అరుంధతి ప్రార్థనాగీతంతో మహాసభ దివ్యజ్ఞానం మందిరంలో సాయంత్రం 3 గంటలకు ప్రారంభమైంది.

శ్రీ జె. పి. చతుర్వేది ప్రసంగంలోని ప్రధానాంశాలు ఇవి:

విజయవాడలో పత్రికా రచయితలను ఈ విధంగా కలుసుకోటం నాకు ఎంతో సంతోషంగావుంది. మహత్తరమైన ఆంధ్రజాతికి విజయవాడ ఒక చిహ్నం.

శ్రీయుతులు చింతామణి, చలపతిరావు, రామారావువంటి ఉత్తమ పత్రికా రచయితలను ఆంధ్రదేశమే పుష్టినిచ్చింది.

పత్రికా స్వేచ్ఛకు ప్రమాదం

ఈరోజున పత్రికా స్వేచ్ఛకు ప్రమాదం వస్తున్నది ప్రభుత్వంనుంచి కాదు; పత్రికా పరిశ్రమలో ఒక భాగంనుంచే ఈ ప్రమాదం వస్తున్నది. ఇది బైటనుండివచ్చే ప్రమాదంకాదు; అంతరంగిక ప్రమాదం.

దేశంలోని పత్రికలలో చాలా హెచ్చుభాగం పదిరుంది పెట్టుబడిదారుల గుప్పిట్లో వుండటం, దానికితోడు ఈ పెట్టుబడిదారులే పి. టి. ఐ. వార్తాసంస్థపై గుత్తాధిపత్యం కల్గివుండటం చాలా ప్రమాదకరమైన పరిస్థితికి దారితీస్తున్నదని శ్రీ చతుర్వేది తమ ప్రసంగంలో హెచ్చరించారు.

పి. టి ఐ. వార్తాసంస్థను ఒక శాస్త్రీయమైన పద్ధతిగా మార్చుచేయాలని ప్రెస్‌కమిషన్ చేసిన సిఫారసును ప్రభుత్వం ఇంతవరకు అమలు జరపనేలేదు.

పత్రికా స్వేచ్ఛకు ప్రభుత్వం కల్పించే ఆటంకాలను ఒక వైపున ఎదుర్కొంటూనే, అదేసమయంలో అంతరంగ శత్రువులనుండి వస్తున్న ప్రమాదాన్ని ప్రతిఘటించాలి.

దేశంలో జరుగుతున్న ముఖ్యమైన ఘటనలను గురించిన వార్తలు పత్రికలలో ప్రచురితం కావడానూ, జాతి జీవనంలో ప్రముఖ స్థానం ఆలంకరిస్తున్న వ్యక్తుల కృషి వెలుగులోకి రాకుండాచేయటానికీ, ప్రజలకు మేలు చేయాల్సే ప్రభుత్వ చర్యలు, పాస్ పెంటుచర్యలు ప్రజలకు అందకుండా చేయడానికీ గుత్త పత్రికాధిపతులు ప్రయత్నిస్తున్నారు. ఉదాహరణకు కాన్పూరునుంచి వెలువడుతున్న "జాగ్రమ్" పత్రికలో పాత్రికేయుల అక్రిడిటేషన్ వార్తను మొదటి పేజీలో ప్రకటించినందుకు ఒక కథ ఎడిటరికి మొదలుకొని ఈమధ్య పార్లమెంటులో పాత్రికేయుల సమస్యపై జరిగిన చర్చ వరకు జరిగిన చరిత్రను సమీక్షించినపిమ్మట ఇలా చెప్పారు:

ఈ రోజున దేశంలోని పత్రికలన్నీకూడా లాభాలను ఆర్జిస్తున్నవి. ఒకవేళ ఏదైనా పత్రిక నష్టంమీద నడుస్తున్నదంటే, ఆ పత్రిక యజమానుల నిర్లక్ష్యం, అసమర్థతలే దానికి కారణం.

పత్రికా యజమానుల సంఘంలో సభ్యత్వంగల పత్రికలకు సాలీనా 8 కోట్ల 14 లక్షల గ్రాసాయల ఆదాయం కేవలం వ్యాపార ప్రకటనల వల్లనే వస్తున్నది. దీనితోడు పత్రికా పాఠకుల సంఖ్య పెరుగుతున్నది. కనుక పత్రికలు నష్టంమీద నడుస్తున్నదని చెప్పటం కేవలం అబద్ధం మాత్రమేనని శ్రీ చతుర్వేది

(మిగతా 4వ పేజీలో)

బట్టాపు చేశారు. ఆ పత్రికా అధిపతి ఒక పారిశ్రామికవేత్త.

కాంగ్రెసును బలపర్చే ఒక ప్రముఖ దినపత్రికలో కేంద్ర కార్మిక మంత్రి శ్రీ నందా ప్రసంగాన్ని ప్రచురించనందుకు ఆ పత్రిక యజమానులు అందుకు బాధ్యులైన పాత్రికేయుడిని నిర్గతీసి సంజాయిషీ అడిగారు.

శ్రీ చతుర్వేదిగారు తమ ప్రసంగంలో ప్రెస్ కమిషన్ నియామకం

రాజస్థాన్‌లో మంత్రి ప్రభుత్వ పాలన

ముగ్గురు మాజీ ముఖ్యమంత్రుల ప్రకటన

జయపూర్, సెప్టెంబరు 14

రాజస్థాన్‌లోని కాంగ్రెసు ప్రభుత్వం మహా స్వభావంతో జరుపుతున్న చర్యలవలన రాష్ట్రంలో ఏర్పడిన బీదరికి పరిస్థితులను శాశ్వతానికి సేవ చేయాలనే దీక్షతో వున్నవారెవరూ సహించలేనని తెలుపుతూ ఆ రాష్ట్రానికి చెందిన అయిదుగురు కాంగ్రెసునాయకులు నేడొక సంయుక్తప్రకటన చేశారు.

ఆ ప్రకటన చేసినవారిలో మాజీ ముఖ్యమంత్రులైన జైనారాయణ వ్యాస్, పండిత హీరాలాల్ శాస్త్రి, తిక్కారామ్ పాలివాలాలు, ప్రదేశ్ కాంగ్రెసు మాజీ అధ్యక్షులైన మాస్టర్ ఆదిత్యేంద్ర, మాజీమంత్రి భోగిలిలాల్ పాండ్యలున్నారు.

వారా ప్రకటనలో యిటీవల జరిగిన కార్యకర్తల సమావేశంలో తాము పాల్గొన్న విషయాన్ని గురించి ప్రస్తావించారు. అవినీతికి, బంధుప్రీతికి, లంచగొండితనానికి సంబంధించిన అనేక ఉదంతాలు ఆ సమావేశంలో తమ దృష్టికి తీసుకొని రాబడినాయని వారు పేర్కొన్నారు. ఇలాంటిపరిస్థితి సంస్థానాధిపతులు పరిపాలించినప్పుడు కూడా లేదని స్పష్టంచేశారు.

రాజస్థాన్‌లోని పరిస్థితులనుగురించి అనుభవంగల పెద్దల అభిప్రాయాలను మంత్రివర్గం ఏమాత్రం పాటించడం లేదని వారు తమ ప్రకటనలో విమర్శించారు.

త్వరపడి తగు చర్యలను తీసుకోకపోతే కాంగ్రెసుసంస్థ సర్వనాశనం కాగలదని వారు తమ ప్రకటనలో హెచ్చరిక చేశారు.

కార్యకర్తల సమావేశంలో హైకోర్టు అంశానికి సమస్యను గురించి చర్చించనేలేదని వారన్నారు.

ఆహార సమస్యపై ఐక్యకృషి

అహ్మదాబాద్, సెప్టెంబరు 14

ఆహారసమస్యను జాతీయ సమస్యగా పరిగణించాలని ఇవ్వటి ఒక సమావేశంలో రాజ్యసభసభ్యుడు శ్రీ హృదయనాథ్ కుంజ్రూ అన్నారు.

తమ వ్యక్తిత్వాన్ని లోప్పకుండానే ఆహార సమస్యపై పాలకపార్టీతో ప్రతిపక్షపార్టీలు కలిసి పని చేయవచ్చునని అన్నారు.

ప్రతిపక్ష పార్టీల ఒత్తిడివల్లనే ప్రభుత్వం ఆహారసమస్యను జాతీయ సమస్యగా గుర్తించిందని అన్నారు. ఆహార సమస్య పరిష్కారానికి సర్వాంగీకృతమైన విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అనులుబరుపగలదనే ఆశాభావం వ్యక్తంచేశారు.

రాజకీయ కక్షల సాధనకై కర్నూలుజిల్లాలో హత్యలు

అధికార కాంగ్రెసు మతాచార్యులవల్ల ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గం తీర్మానం

విజయవాడ, సెప్టెంబరు 15

గత మూడురోజులుగా ఇక్కడ సమావేశమవుతున్న ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టుకమిటీ కార్యవర్గం ఇటీవల కాలంలో కర్నూలుజిల్లాలో జరిగిన హత్యలకు తన తీవ్రమైన ఆందోళనను వెలిబుచ్చుతూ ఒక తీర్మానం చేసింది.

కర్నూలుజిల్లా ఆదోనివలం, నందికొట్కూరు, పత్తికొండ తాలూకాలలో జరిగిన హత్యల ఫలితంగా అక్కడ భీకరవాతావరణం ఏర్పడిందనీ, భద్రత కొరవడిందనే అభిప్రాయం ఏర్పడిందనీ, ఇందుకు ఆజిల్లాలోని కాంగ్రెసులోని అధికారమూలా బాధ్యతగలదంటూ "రాజకీయకక్షలను సాధించుకోవడానికి హత్యలనుకూడా సాధనంగా ఉపయోగించుకోవడం జరుగుతున్నదనే అభిప్రాయం కలుగుతున్నదంటూ" కార్యవర్గం తన తీర్మానంలో పేర్కొన్నది.

ఆజిల్లాల్లో పరిస్థితులను చక్కదిద్దవలసిన బాధ్యత కాంగ్రెసుపైనేగలదనీ, ఇందుకు కమ్యూనిస్టుపార్టీ తనవంతు బాధ్యతను నిర్వహించగలదనీ ఆ తీర్మానంలో స్పష్టంచేశారు.

తీర్మానం పూర్తిపాఠం ఈక్రింది విధంగా వుంది:

కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు, ఆదోనివలం, పత్తికొండ తాలూకాల్లో జరిగిన దారుణమైన, ఘోరమైన వాటి ఫలితంగా ఏర్పడిన ఆందోళనకరమైన పరిస్థితులనుగూర్చిన సమాచారాన్ని పరిశీలించిన మీదట ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గం యీ క్రింది అభిప్రాయానికి వచ్చింది.

గత కొద్ది సంవత్సరాలుగా ఈ తాలూకాల్లో తుపాకులు బరిసెలతో పట్టపగలు నడిబజార్లలోను ఇళ్ళమీదను దాడులుచేసి భూనీలుచేయుట జరుగుతూ ఉంది. ఈ మధ్య ఇది ఉధృత రూపం ధరించి జిల్లాలోని ప్రముఖులు, కొందరు శాసనసభ్యుల మీదగూడ హత్యా ప్రయత్నముల వరకు పోయింది. రెండు నెలలక్రితం ఆదోనివలం వాస్తవ్యులు ప్రముఖ కాంగ్రెసు వాది మాజీశాసనసభ్యుడు అయిన శ్రీ కె. వెంకటశెట్టిగారిమీద హత్యాప్రయత్నం జరిగింది. తీవ్రమైన గాయాలతో ఎలాగో బ్రతికి బయట పడటం జరిగింది.

ఈ హత్యలవల్ల కర్నూలుజిల్లాలో ప్రజల్లో ఒక బీభత్సవాతావరణం ఏర్పడింది. ధన మాన ప్రాణాలకు రక్షణలేకుండా పోయింది. జిల్లాలోని ప్రముఖ రాజకీయ నాయకులమీద గూడ హత్యాప్రయత్నాలు జరగడంతో రాజకీయ వాతావరణంగూడ కలుషితమయి పోయింది. రాజకీయ కక్షలు సాధించుకోడానికి హత్యలు గూడ సాధనంగా ఉపయోగించుకోవడం జరుగుతూ ఉన్నదని అభిప్రాయపడటానికి అవకాశం కల్గుతూ ఉంది.

ఇందుకు ప్రధాన బాధ్యత

ఇట్టి కలుషిత వాతావరణం ఏర్పడానికి ప్రధానబాధ్యతజిల్లాలోని అధికార కాంగ్రెస్ గ్రూపుదేనని కర్నూలు జిల్లా శాసనసభ్యులైన శ్రీ బి. వి. సుబ్బారెడ్డి శాసనమండలి సభ్యులైన శ్రీ కె. చెంచిశివారెడ్డిగార్లు ఆంధ్ర శాసనసభ శాసనమండలి వేదికలనుండి చెప్పారు. కర్నూలు జిల్లా కమ్యూనిస్టు కమిటీగూడ దీనిమీద ఒక సుదీర్ఘమైన ప్రకటన చేసింది. దానిలో జిల్లాలో ఏర్పడిన బీభత్సవాతావరణం దానికి అధికార కాంగ్రెసుగ్రూపు బాధ్యతనుగూర్చి చెపుతూ "చిన్న కేసులనండి హత్య కేసులవరకు తమ అనుచర వర్గం చిక్కుకోకుండా చేయడానికీ, అలా చిక్కుకున్న వారిని విడిపించుకోడానికీ, జిల్లా తాలూకా కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగానే ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం కల్గించుకుంటున్నది" అని స్పష్టంగా ఆరోపించింది. ఆంధ్ర ప్రభుత్వపు హోం శాఖకు మంత్రియైన శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు కొద్ది మాసాల క్రితం నందికొట్కూరు బహిరంగసభలో జిల్లాలో ఏర్పడిన అరక్షిత పరిస్థితులపట్ల ఆందోళనను వెలిబుచ్చుతూ, జిల్లా కాంగ్రెసు నాయకులను బహిరంగంగా మందలించారు. ఈ పరిస్థితులను చక్కదిద్దగలనని హామీనిచ్చారు. దీని అనంతరం గూడ పరిస్థితులు చక్కబడకపోగా, ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ

(మిగతా 4వ పేజీలో)

ఉత్తర ప్రదేశ్‌లో విరివిగా అరెస్టులు

ఒక్కరోజులోనే వివిధ పార్టీలకు చెందిన 419 మంది అరెస్టు

లక్నో, సెప్టెంబరు 14

ఉత్తర ప్రదేశ్‌లో ఆహార సమస్యపై జరుగుతున్న ఆందోళన సందర్భంలో అనేకపోట్ల వివిధప్రతిపక్షాలకు చెందిన వలంటీర్లను అరెస్టు చేస్తున్నారు.

నేడు లక్నోలో ప్రజాసోషలిస్టు పార్టీకి చెందిన 11 మంది వలంటీర్లు అరెస్టు చేయబడ్డారు.

ప్రభుత్వ భవనాలకు గిడ్డంగులపై దాడిచేయబోతున్నారన్న ఆరోపణపై ఈ అరెస్టులు జరిగాయి.

నిన్నటి రోజున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 419 మందిని అరెస్టు చేసినట్లు ఇక్కడికి వార్తలు చేరాయి.

నిన్న అరెస్టుకాబడిన వారిలో 115 మంది కమ్యూనిస్టులూ, 120 మంది ప్రజాసోషలిస్టులూ, 152 మంది జనసంఘ సభ్యులూవున్నారు.

ఇక్కడి పరిస్థితులను పరిశీలించడానికని నేడిక్కడికి అఖిల భారత ప్రజాసోషలిస్టుపార్టి అధ్యక్షులు శ్రీ నంగాశరణ సింగ్ వస్తున్నారు.

కాన్పూర్‌లో నిరసనసభ

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అనుసరించుకున్న నిర్బంధ విధానాన్ని నిరసించడానికి ఈవేళ కాన్పూర్‌లో కమ్యూనిస్టుపార్టీ, యు. పి. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుల సంయుక్త ఆధ్వర్యాన ఒక బహిరంగసభ జరిగింది.

ఇప్పటివరకూ అరెస్టుకాబడిన వారినందరినీ ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలనీ, ప్రధాన మంత్రి సూచనచేసిన విధంగా తన నంటనే అఖిలపక్ష కమిటీలను నియమించాలనీ కోరుతూ సభలో తీర్మానం చేశారు.

ఆహార సమస్యా పరిష్కారానికి తోడ్పడేందుకుగానూ రైతులకు తక్కువ ధరలకు యివ్వాలనీ, గోడౌన్‌లను విరివిగా స్థాపించాలనీ, దొంగవ్యాపారాన్ని అరికట్టడానికి నిల్వలను బయటకు లాగడానికీ ప్రభుత్వం గట్టిచర్యలను తీసుకోవాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

బంగారంధర

వాషింగ్టన్, సెప్టెంబరు 15

బంగారంధర పెంచబడిన అవసరం యిప్పుడేమీ కనిపించడంలేదని అంతర్జాతీయ ద్రవ్యనిధివారు నేడు ఒక ప్రకటన చేశారు.

ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులను వెడలనడపండి

పాకిస్తానీలకు మౌలానా భషానీ విజ్ఞప్తి

ఢాకా, సెప్టెంబరు 14

పాక్ భూభాగంనుంచి ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులను వెడలనడపడంకోసం పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని జాతీయ అవామీలీగ్ అధ్యక్షుడు మౌలానా భషాని నేడిక్కడ ఒక బహిరంగ సభలో విజ్ఞప్తి చేశారు.

ప్రధానమంత్రులలో పాకిస్తాన్ పొగ్గొంటున్నందుకు ఆయన తీవ్రముగా విమర్శించారు.

ఎనిమిదికోట్లమంది పాకిస్తానీలు ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదుల శృంఖలాల నుంచి విముక్తి అయేంతవరకూ పాకిస్తాన్‌లో ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి ఏ మాత్రమూ అవకాశం లేదని ఆయన అన్నారు.

ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను అరెస్టుచేసినందుకు ఆయన పాక్ ప్రభుత్వాన్ని విమర్శించారు. స్వతంత్ర పాక్ పౌరుడు దేశంలోని ఒకభాగంలో యెందుకు అడుగు పెట్టరాదో తన కర్థం అవడంలేదన్నారు.

పాకిస్తాన్ స్వతంత్ర తటస్థ వైఖరి విధానాన్ని అనుసరించాలనీ, పెరుగుతున్న ధరల నరికట్టాలనీ సభలో తీర్మానాలు చేశారు. సెప్టెంబరు 19వ తేదీన ఆహార ధరల పెరుగుదల నిరసన దినం జరుపాలని నిర్ణయించారు.

మాతృభూమి రక్షణకు లక్షలాది చైనాప్రజల సన్నద్ధత

హాంకాంగ్, సెప్టెంబరు 14

అమెరికావారు దురాక్రమణవాడి చేసే పక్షంలో మాతృభూమి రక్షణకోసం లక్షలాది చైనా ప్రజలు సైనికులుగా పనిచేయడానికి ముందుకు వస్తున్నారు. కార్మికులు, రైతులు, విద్యార్థులు తమ తీరిక సమయాల్లో కవాతు నేర్చుకొంటున్నారు.

కోస్తా పాడవువాగల రైతులు ఒకచేత వ్యవసాయ పనిముట్లు మరొకచేత ఆయుధాలుపట్టి పొలాలకు వెళుతున్నారు.

చైనా చేపల పడవలపై కాల్పులు

నలుగురి మరణం

హాంకాంగ్, సెప్టెంబరు 14

ఎనిమిది కొమింటాంగ్ జాతలు వాటికి మద్దతుగా వచ్చిన ఏడు అమెరికా యుద్ధనౌకలూ టుంగ్ చెంగ్ తీరప్రదేశ చైనా చేపల పడవలపై గుళ్లు కురిపించగా నలుగురు చైనా జెట్టివారు మరణించారని చైనా వార్తా సంస్థ ప్రకటించింది.

చాంగ్ మాతా నావలు ఈ చేపల పడవలపై 230 గుళ్లను కురిపించాయి

క్విమోయ్‌కి తిండి సరఫరాలు

తాయిపె, సెప్టెంబరు 15

క్విమోయ్ మున్నగు దీవుల్లోగల సైనికులకు చాంగ్ మాతా విమానాలు ఆహారాన్ని సరఫరా చేస్తూవుంటే ఆ విమానాలకు అమెరికా విమానాలు కాపలాగా వెడుతున్నాయి. ఈ విషయాన్ని కొమింటాంగ్ సైనికాధ్యక్షుల ప్రతినిధి ఒకరు వెల్లడించారు

గాడ్గిల్ ప్రమాణ స్వీకారం

చండీగర్, సెప్టెంబరు 15

శ్రీ ఎస్ వి. గాడ్గిల్ పంజాబు గవర్నరుగా నేటి ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. పంజాబు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ ప్రమాణ స్వీకారోత్సవాన్ని జరిపించారు.

ఈ ఉత్సవానికి మంత్రులూ, శాసనసభ్యులూ, ఇతర అధికారులూ హాజరయ్యారు.

సెలవు

వినాయక చవితి నాడు విశాలాంధ్ర కార్యాలయానికి సెలవు, గనుక రేపు 17 న తేదీ పత్రిక వెలువడదు. పునర్దర్శనం 18 వ తేదీన.

— మేనేజరు

శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు గారి వివాహం

విజయవాడ, సెప్టెంబరు 14

ఆంధ్ర కమ్యూనిస్టుపార్టి సంస్థాపకులలో ఒకరైన శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావుగారికీ, చాలాకాలం నుంచి మహిళా ఉద్యమకార్యకర్తగా పనిచేస్తున్న శ్రీమతి పుణ్యావతిగారికి నేటి సాయంత్రం 4 గంటలకు విశాలాంధ్ర కార్యాలయంలో వివాహం జరిగింది. కమ్యూనిస్టుపార్టి నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు వివాహ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రదేశ్ కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు, శ్రీ సుందరయ్యగారు, శ్రీమతి జోత్స్నభట్ల సుబ్బమ్మగారు నూతన వధూవరులకు శుభాశీస్సులు అందజేశారు. ఈ సందర్భంలో చంద్రశేఖరరావుగారి సోదరుడు శ్రీయుత పోతిరెడ్డి సుబ్బారెడ్డిగారు కమ్యూనిస్టు పార్టీకి రు 116 లు విరాళ మిచ్చారు.

కలకత్తాలో తుఫాన్

కలకత్తా, సెప్టెంబరు 14

గంటకు 40 మైళ్ళ వేగంతో తుఫాను కలకత్తా నగరాన్ని తాకింది. రోడ్లంతా ఎడ్డ వర్షం కురుస్తూనే వుంది. టెలిఫోన్లు చెడిపోయింది, రైలుబళ్లు ఆగిపోయాయి. అనేక ఇళ్లు తూర్పుప్రాంతంలో కూలిపోయాయి.

సినిమా నటీనటులచే

రెండు ఉత్తమ నాటక ప్రదర్శనములు

గుడివాడ - అరుణా టాకీస్‌లో

18—9—58 రక్త కన్నీరు (రచన: పాలగుమ్మి) | 21—9—58 కోతల రాయుడు (రచన: బుచ్చిబాబు)

నేటినుండి శ్రీనివాస్ టాకీసువద్ద టిక్కెట్లు లభించును.

విజయవాడ - ఈశ్వర్ మహల్‌లో

19—9—58 రక్త కన్నీరు | 20—9—58 కోతల రాయుడు

టిటిసుండి మారుతిసినిమా, విజయటాకీస్, రవీంద్ర కూల్‌డ్రింక్సు, ఉర్గా ఎంపోరియంలో టిక్కెట్లు లభించును.

నటీనటులు: నాగభూషణం, పెరుమాళ్లు, చదలవాడ, నరసింహారావు, సీత, రాధారాణి, లక్ష్మీదేవి మొదలగువారు

రేట్లు: 5-00, 3-00, 2-00, 1-00.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన భాద్రపదమాసం
శుద్ధ తదియ తే. 11-6
వినాయక చవితి
చిత్రా సు. 1-45

విశాలాంధ్ర

మంగళవారం 16-9-58
శకమాన భాద్రపదం 25-1880

పునశ్చరణ

ఒక అరణ్యాన్ని పదే పదే పునశ్చరణ చేయటం ద్వారా దాన్ని సత్యంగా చలామణీ చేయవచ్చునని విశ్వసించేవారు కొందరున్నారు. కాంగ్రెసు కార్యవర్గం కేరళపై చేసిన తీర్మానం అదే మనస్తత్వాన్ని వ్యక్తం చేస్తున్నది.

కేరళలో 'భద్రతారహిత స్థితి' కొనసాగుతున్నదని, కేరళ ప్రభుత్వం 'పక్షపాతవైఖరి' నవలంబించుతున్నదని కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది. ఈ పరిస్థితులలో కేరళ రాష్ట్ర కాంగ్రెసు అనుసరించవలసిన విధానాలను గురించి, త్వరలో ఒక కార్యక్రమాన్ని కేంద్ర కార్యవర్గం తయారుచేస్తుందట.

కాంగ్రెసు అధ్యక్షులు ఢేబర్ కేరళలో పర్యటన జరిపిన సందర్భంలో ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ ఆయనతో చర్చించి కొన్ని సూచనలు చేశారు అన్ని రాష్ట్రాలలోను ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు అనుసరించదగు ప్రమాణాలను సంప్రదాయాలను గురించి చర్చించటానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ఆ సంప్రదాయాలనుబట్టి రాష్ట్ర ప్రభుత్వాలు పార్టీలు పాటించాలన్నారు. కేరళలోని ప్రతిపక్షాలు బాధ్యతారహితంగా, ప్రభుత్వంపై ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించటమే ఉద్రిక్తతకు ప్రధాన కారణమని స్పష్టం చేశారు. కేరళ కాంగ్రెసు నాయకులు మరింత బాధ్యతాయుతంగా ప్రవర్తించేటట్లు కాంగ్రెసు అధ్యక్షులు యత్నించాలని విజ్ఞప్తి చేశారు.

కాని ఢేబర్ నివేదిక ఆధారంగా, కేంద్ర కాంగ్రెసు కార్యవర్గంచేసినతీర్మానాన్ని పరిశీలిస్తే కేరళట్లకాంగ్రెసు అగ్రనాయకత్వం వైఖరిలో ఎట్టిమార్పూ రాలేదని స్పష్టమౌతుంది. 'కేరళలోభద్రత లేదనే'తమవాదనినా దాన్ని అదేపనిగా పునశ్చరణ చేస్తూ, కేరళ ప్రభుత్వాన్ని నిత్యం చీకాకు పరచాలనే ఉద్దేశంతోనే కార్యవర్గం వ్యవహరిస్తున్నదని స్పష్టం.

ప్రతిపక్షాలు రెచ్చగొట్టిన ఆందోళనలన్నిటినీ కేరళ ప్రభుత్వం క్రమంగా పరిష్కరిస్తున్నది. జరిగిన దుర్ఘటన లన్నిటిపైనా కోర్టులలో విచారణలు జరుగుతున్నాయి. చందనతోపు లీసోను కాల్పులపైన నిష్పాక్షిక విచారణ సంఘం ఏర్పాటైంది విద్యార్థు అనా ఆందోళనపై విచారణ కమిటీ తన తీర్పును కూడా ప్రకటించింది.

గత జూలై మాసాలలోనే కాంగ్రెసు పాలితరాష్ట్రాలలో అనేకచోట్ల పోలీసు కాల్పులు జరిగాయి. జంషెడ్పూరు, మద్రాసు, అహమ్మదాబాద్ - మొదలైనచోట్ల జరిగిన పోలీసు కాల్పులలో ఒక్క మద్రాసులో మినహా మిగతా సందర్భాలలో అచ్చటి కాంగ్రెసు మంత్రివర్గాలు విచారణ సంఘాలను నైతం నియమించలేదు నిన్నగాక మొన్న బొంబాయిలోని పాలకులనీ కార్మికులపై పోలీసులు కాల్పులు సాగించారు.

కాంగ్రెసు పాలితరాష్ట్రాలలో జరుగుతున్న ఘటనలను, కేరళలోని ఘటనలను పోల్చి చూచినప్పుడు ఏ నిష్పాక్షిక పరిశీలకులైనా, కేరళలోని పరిస్థితులు కాంగ్రెసు రాష్ట్రాలలో కంటే అనేకవిధాల మెరుగుగా ఉన్నాయని గ్రహించగలరు.

కాని ఏదో విధంగా కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని అప్రతిష్ట పాజేయటమే తమ కర్తవ్యంగా పెట్టుకున్న కాంగ్రెసు పార్టీ ఈ వాస్తవాన్ని గుర్తించే స్థితిలో లేదు.

ప్రముఖ రాజకీయవేత్త శ్రీ రాజగోపాలాచారిగారు, ఇటీవల ఒక విలేఖరికి సమాధానమిస్తూ, కేరళపై కాంగ్రెసు నాయకులు అదేపనిగా గగ్గోలు చేయటం మంచిదికాదని హితవు చెప్పారు. 'కేరళలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నవనటం కూడా సరికాదు'న్నారు.

ఆప్తుల హితవాక్యాలు వినే విజ్ఞత కూడా కాంగ్రెసునాయకులు కోల్పోతున్నారా అని సందేహించవలసి ఉంటుంది.

కేరళలోని పరిస్థితులను నిజంగా మెరుగుచేయాలని కాంగ్రెసుపార్టీ వాంఛిస్తున్నట్లయితే, రాష్ట్రకాంగ్రెసు నాయకులను మందలించడం వారి ప్రథమ కర్తవ్యం. అలా కాక, భద్రత లేదనే పాతనినాదాన్ని పునశ్చరణ చేయటం వల్ల ఎట్టి ప్రయోజనం లేదు

హిస్సార్ పార్లమెంటు నియోజకవర్గం నుండి శ్రీ బల్వంత్ రాయ్ తాయల్ (కాంగ్రెసు) ఎన్నిక నిరాకరింపబడినట్లు ఎన్నికల ట్రిబ్యూనల్ ప్రకటించింది.

భూసంస్కరణల కోసం ఐక్యాందోళన అవసరం

ప్రజా కమ్యూనిస్టుకమిటీ కార్యవర్గ తీర్మానం

విజయవాడ, సెప్టెంబరు 15

భూసంస్కరణలపట్ల కమ్యూనిస్టు పక్షం ఆందోళన జరపాల్సిన అవసరం కలదని విజయవాడలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ ఈ క్రింది తీర్మానం చేసింది:

ఆంధ్రప్రభుత్వం భూసంస్కరణలబిల్లును శాసనసభలో ప్రవేశపెట్టింది. భూస్వాములకు అనుకూలంగానున్న ఈ బిల్లును ప్రతిపక్షాలు ఖండించాయి. రాష్ట్రంలోనున్న భూదాసోద్యమ కార్యకర్తలు, కాంగ్రెసు శాసనసభ్యులు కొందరు, ఇతర ప్రజాస్వామిక వాదులు ఈ బిల్లులోని ప్రతిపాదనలను అంగీకరించడం లేదు. బిల్లు సెలెక్టుకమిటీ ముందుంచబడింది.

ఈ పరిస్థితులలో ప్రతిపక్షాలన్నీ ఐక్యమై ప్రణాళికాసంఘపాలన్ సూచించిన విధంగా రూ. 8600 నికి రాబడాయం వచ్చేభూమిని గరిష్టపరిమితిగా నిర్ణయించాలని ఆందోళన చేయవలసిన అవసరమున్నది. దీనికోసం రాష్ట్రంలోనున్న ప్రతిపక్షపార్టీలు కార్యక్షేత్రములు, ఇతర ప్రజాస్వామికవాదులు భూసంస్కరణల సమస్యపై ఒక సదస్సు జరపాలనీ, ఆ సదస్సులో ప్రతిపక్షాలు తీసుకోవలసిన విధానాన్నీ, ఆందోళనచేసే కార్యాచరణ విధానాన్ని నిర్ణయించుకోవాలనీ ప్రజా కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గం అభిప్రాయపడుచున్నది. ఈ విషయంలో వివిధ పార్టీలతో సంప్రతింపులు జరిపి అవసరమైన చర్యలు తీసుకోడానికి శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, చలసాని వాసుదేవరావు, ఆకుల లక్ష్మీనరసింహారెడ్డి, గుంటూరు బాపనయ్యగార్లతో ఒక ఉప సంఘాన్ని నియమించడమైనది.

ప్రతిపక్షాలపట్ల ప్రభుత్వ వైఖరి

కమ్యూనిస్టుపక్షం విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

యు. పి. శాసనమండలిలో పోషబిట్టు పక్షనాయకుడు శ్రీ రాజనారాయణ్ సింగ్‌పై పోలీసులచే పాయువు పోలీసులచే యాడ్పించిన ఘటనలపట్ల తీవ్రాందోళనను వ్యక్తంచేస్తూ పార్లమెంటు కమ్యూనిస్టు పక్షంవారు చేసిన తీర్మానం చేశారు.

పార్లమెంటు కమ్యూనిస్టు పక్షం సాధారణసంఘం సమావేశం నేడు ఒక తీర్మానం చేస్తూ రాజనారాయణ్ సంఘటన విషయంలో యు. పి. మంత్రివర్గము, కేంద్ర మంత్రివర్గము అవలంబించిన వైఖరినిగురించి విచారిస్తూ యిలా తెలియజేశారు: "పార్లమెంటరీ పద్ధతులకు అనుగుణంగా ప్రతిపక్షాలపట్ల ప్రవర్తించాలని అధికారంలో ఉన్న వారు అనుకోవడం లేదు. అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. యు. పి. లో జరిగిన ఎన్నికలలో ప్రతిపక్షాలన్నింటికి కలిపి మొత్తం వోట్లలో నూటికి 60 వోట్లు వచ్చాయి. కాని ప్రతిపక్షం సభ్యులలేకుండానే ప్రస్తుత యు. పి. శాసన సభ సమావేశాలు కొనసాగిస్తున్నారు.

"ప్రతిపక్షం సక్రమంగాపనిచేయడానికి వీలులేకుండా ప్రభుత్వ పక్షం అనేక అడ్డంకులు కల్పిస్తోంది. ప్రతిపక్షాల వాణిని అణచివేయాలని కూడా చూస్తున్నది. ప్రజల అభిప్రాయాలను పార్లమెంటరీ సంస్థల ద్వారా వ్యక్తంచేయడానికి, ప్రజాభిప్రాయం ప్రకారం అని నడవడానికి వీలు లేని పక్షంలో ఈ సంస్థల అభివృద్ధే అడుగంటుతుంది. తారుమారు అవుతుంది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం బాల్య దశలో ఉన్న ప్రస్తుత పరిస్థితిలో ప్రజాస్వామ్య పద్ధతులు సత్యంగా అమలు జరుపుటకు పౌరులందరు పూనుకోవాలి."

త్వరలోనే రాజభాషగా హిందీ

కే ప్రధానమంత్రి శ్రీ దాదాల్ ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

భారతదేశంలో పరిపాలనా భాషగా హిందీ త్వరలోనే ప్రవేశపెట్టబడుతుందనీ, అయితే హిందీయేతర ప్రాంతాల్లో హిందీ భాషా ప్రచారం యింకా నిదానంగా జరగవలసి వున్నదని కేంద్రప్రభుత్వపు రాష్ట్ర మంత్రి శ్రీ బి. జక్. దాదాల్ నేడిక్కడ అన్నారు.

పార్లమెంటరీ హిందీసంఘం, ఢిల్లీ రాష్ట్ర శాఖ ప్రచార సమితుల సంయుక్త ఆధ్వర్యాన నేడిక్కడ పార్లమెంటు సెంట్రల్ హాలులో జరిగిన హిందీ దినోత్సవానికి శ్రీ దాదాల్ ప్రారంభోత్సవం జరుపుతూ ప్రసంగించారు.

దక్షిణభారతదేశంలో దాదాపు 50 లక్షలమందికి హిందీభాష తెలుసనీ, ఇంగ్లీషు తెలిసినవారు పది లక్షలమందికంటే హెచ్చు వుండరని ఆయనన్నారు.

సభకు లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహించారు.

పంజాబు గవర్నరుగా నియమించబడిన శ్రీ ఎన్. వి. గాడ్గిల్ మాట్లాడుతూ హిందీభారతదేశానికి రాజభాష కావాలని రాజ్యాంగంలో నిర్దేశించబడిందనీ, ఆ లక్ష్యాన్ని సాధించితీరవలసిందనీ అన్నారు.

పార్లమెంటు సభ్యుడు సేట్ గోవిందదాస్ మాట్లాడుతూ మద్రాసు, పశ్చిమ బంగాల్ లలో హిందీకి వ్యతిరేకత తాత్కాలికమే నన్నారు. కొద్ది కాలంలోనే ఆ వ్యతిరేకత మటుమాయమవగలదన్నారు.

కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా మాట్లాడుతూ దేశైక్యతకు సాధనం కావలసిన భాషను ప్రజలను చీల్చడానికి వినియోగించడానికి కొందరు ప్రయత్నం చేయడం అత్యంత శోచనీయమన్నారు.

కృష్ణాజిల్లా తెన్నేరులోని రూరల్ డిప్రెస్డ్‌క్లాస్ భవనపునిర్మాణానికి అయిన ఖర్చులో గోగినేనివారు, యల్. డి. పరుచూరివారు ఇచ్చిన విరాళంపోను, మిగతాదాన్ని గ్రామ పంచాయతీ బోర్డువారు యిచ్చారు

ఆత్మకూరు ఉపఎన్నిక

కాంగ్రెసును ఓడించడానికి అయిదూ పక్షం కావాలని ప్రజా కమ్యూనిస్టుకమిటీ విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 15

నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో త్వరలోనే జరుగనున్న ఉపఎన్నికలో కాంగ్రెసు పార్టిని ఓడించేందుకు ప్రతిపక్షాలకు చెందిన పార్టీలను, వ్యక్తులను, తదితర ప్రజాస్వామ్య శక్తులను ఐక్యంచేసి, కృషి జేయాల్సిన అవసరం కలదని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గం తన అభిప్రాయాన్ని వ్యక్తపరచింది.

ఇందు కొరకు అందరూ అమోదకరమైన అభ్యర్థిని నిర్ణయించడానికి ఇతర ప్రతిపక్షాల వారితోనూ, ఇతర ప్రముఖులతోనూ సంప్రతించడానికి మున్సుఖితో కూడిన ఒకఉపసంఘాన్ని కార్యవర్గం నిర్ణయించింది.

ప్రదేశ్ కమిటీ కార్యవర్గం ఇక్కడ గత మూడురోజులుగా సమావేశమై వివిధ సమస్యలను గురించి చర్చించి నిర్ణయాలను తీసుకొన్నది.

ఆత్మకూరు నియోజకవర్గం ఉపఎన్నికపై చేసిన తీర్మానాన్ని నేడు పత్రికలవారికి విడుదల చేసింది.

ఆ తీర్మానంలో యిలా వుంది:

మన రాష్ట్రంలో అధికారంలోనున్న కాంగ్రెసుపార్టీ ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నది. ఎంతో లాలనంచి భూసంస్కరణలు తీసుకు వస్తానని చెపుతూ చివరకు భూస్వాములకు అనుకూలమైన వ్యవసాయ సంస్కరణల బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టింది. తెలంగాణా ప్రాంతంలో గరిష్ట పరిమితిగా రు. 8600 నికి రాబడాయం వచ్చే భూమి వుండాలని గత హైద్రాబాదు రాష్ట్రచట్టాలలో వున్నది. దానిని మరీ 8400 నికి రాబడాయానికి పెంచేటట్లుగా బిల్లు తీసుకువచ్చింది. ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ బిల్లుద్వారా పేదలకు పంచడానికి మిగిలిభూమి బహుస్వల్పం. పెట్టిన ఆ గరిష్టపరిమితిని కూడా తిప్పించుకోడానికి అనేక లొసుగులు కల్పించారు

అధికసున్నలవిషయంలోనూ, కార్మికుల కోర్కెల విషయంలోనూ, వ్యవసాయ కూలీలకు కనీస వేతనం నిర్ణయించడం విషయంలోనూ, ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నది

1955 జనవరి ఎన్నికల తర్వాత మన రాష్ట్రంలో ప్రొద్దుటూరు, ఎత్తికొండ, ఒంగోలు, బుగ్గారం నియోజకవర్గాలలో ఉప ఎన్నికలు జరిగాయి. ఈ నియోజకవర్గాలన్నిట్లోనూ ప్రతిపక్షాలు ఐక్యంగా కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకంగా పోరాడాయి ఈ నాలుగు నియోజకవర్గాలకు ప్రజానీకం ప్రభుత్వంయొక్క ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది

ఈనాడు తిరిగి ఆత్మకూరు నియోజకవర్గంలో శ్రీ గోపాలరెడ్డిగారు రాజీనామా చేయడంవల్ల ఖాళీ యేర్పడింది. కొద్దికాలంలోనే అక్కడి ఉప ఎన్నికలు జరుగబోతున్నాయి ఈ పారి కూడ గత ఉపఎన్నికలలో వలెనే కాంగ్రెసు పార్టీ అభ్యర్థిని ఓడించడానికి ప్రతిపక్షాలకు చెందిన పార్టీలను, వ్యక్తులను తదితర ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసి, కృషి జేయాల్సిన అవసరం ఉందని ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గం అభిప్రాయపడుచున్నది భూసంస్కరణ విషయంలో కాంగ్రెసు పార్టీ అనుసరించుచున్న భూస్వామ్య అనుకూల విధానాలకు వ్యతిరేకంగా తీర్పు చెప్పాలని, కాంగ్రెస్ పార్టిని ఓడించాలని ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తోంది.

ఈ నియోజకవర్గం కాంగ్రెసు పార్టిని ఓడించడానికి ప్రతిపక్షాలన్నీ ఐక్యమై అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థిని నిర్ణయించడం అవసరమని కార్యవర్గం అభిప్రాయపడుచున్నది. ఎవరికి వారే, నీకు మాకు కావాలంటే మాకు కావాలని పట్టు పట్టకుండా కాంగ్రెసును ఓడించే లక్ష్యంతో అందరికీ ఆమోదయోగ్యమైన, ప్రతిపక్షాల పేరుకనున్న ప్రజానీకాన్నంతటినీ సమీకరించగలిగే పట్టుగా అభ్యర్థిని నిర్ణయించడానికి కృషి జేయాలని కార్యవర్గం అభిప్రాయపడుతున్నది.

లుగా శ్రీ తిమ్మారెడ్డిగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సదస్సు కేంద్రకమిటీకి ఆయిన సభ్యులను నియమిస్తారు.

రాష్ట్రంలోని ప్రతిపక్షపార్టీలతోనూ, వ్యక్తులతోనూ సంప్రదించడానికి వైపు నూచించి నివేదికగా అవసరమైన చర్యలు తీసుకోవడానికి శ్రీ దండ్ర రామకృష్ణరావు, శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ గుత్తుల యాల్లమందారెడ్డిగార్లతో ఉప సంఘాన్ని నియమించడమైనది.

ధాన్యంవర్తకుల సదస్సు

హైద్రాబాద్, సెప్టెంబరు 14

ఆహారధాన్యాలకు అమ్మకంపన్ను మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇక్కడ ధాన్యంవర్తకుల సదస్సులో తీర్మానించారు.

రెండురోజులుగా జరిగిన ఈ సదస్సు నేటితో ముగిసింది.

మైసూరు, బొంబాయి, యు. పి. మున్నగు రాష్ట్రాలలో ఆహారధాన్యాలపై అమ్మకపుపన్నులేదనీ, ఆంధ్ర ప్రభుత్వంకూడా ఈ అమ్మకపుపన్నును రద్దుచేయాలనీ కోరారు.

రాష్ట్రం నలుమూలలనుంచివచ్చిన సుమారు 700 మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. హోం మంత్రి రంగారెడ్డిగారు సదస్సుకు ప్రారంభోత్సవం చేశారు. పప్పులు, బియ్యం, చిట్టు పొట్టుమీద కూడా అమ్మకపు పన్ను రద్దుచేయాలని సదస్సులో కోరారు.

కమిషన్ ఏజంట్లకు అందరికీ ఒకే లెక్కన 25 రూపాయల లైసెన్సు ఫీజుండాలని, ఇప్పుడు 25 నుంచి 150 వరకు గల ఫీజుపద్ధతిని రద్దుచేయాలని కోరారు.

సాలూరి వ్యాపారం 25 శాతంకంటే తక్కువ పున్నప్పుడు అమ్మకపు పన్ను వుండరాదనికోరుతూ తీర్మానించారు.

బరి, గోధుమ మండలాలు ఏర్పడడంవల్ల దొంగ వ్యాపారం అధికం అవుతున్నదనీ, దానివల్ల వ్యవసాయదారులకు కూడా ఇబ్బంది కలుగుతున్నదనీ, కనుక ఆ పద్ధతిని రద్దుచేయాలనీ కోరుతూ ఒక తీర్మానం చేశారు.

దళారీ పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెడుతున్నందుకు అభినందించారు. వర్తకులు సూచించిన వాటిపైనే అట్రాయిత్ సుంకాన్ని విధించాలని ఉభయ నగరాల కార్పొరేషన్లను కోరుతూవారు తీర్మానం చేశారు

అఖిలభారత బాల సాహిత్యవేత్తల సభ

విజయవాడ, సెప్టెంబరు 15

నవంబరు 1 నుండి జరుగనున్న జాతీయ బాలసాహిత్యోత్సవం సందర్భంలో అఖిలభారత బాల సాహిత్యవేత్తల మహాసభను జరుపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇరాన సాంస్కృతిక సమితి వారి సహకారంతోనూ, కొన్ని సాహిత్య సంస్థల సహకారంతోనూ ఈ మహాసభ జరుగుతుంది.

ఈ మహాసభలో యాభైమంది ప్రముఖ సాహిత్యవేత్తలేకాకుండా దేశాలనుంచికూడా చాలామంది రచయితలు పాల్గొన్న ప్రతినిధులుగా వస్తున్నారు. బాలలకోసం గ్రంథరచన చేసేవారు, పత్రికలలో బాలల శీర్షికలను నిర్వహించేవారు ఈ మహాసభకు ప్రతినిధులుగా రానున్నారు. ప్రతినిధులకు రైల్వేటికెట్టు కన్సెషను వచ్చేటట్లు ఏర్పాట్లు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఆ సందర్భంలో బాల వాఙ్మయం, బాలల శీర్షికలు గల పత్రికల ప్రదర్శనంకూడా వుంటుంది. అందుకని రచయితలు, పత్రికానాదారులు, ప్రచురణ కర్తలు, మహాసభ నిర్వాహకులతో సహకరించి తమ గ్రంథాలను పత్రికలను పంపించాలని వారు కోరుతున్నారు

బాలవాఙ్మయ నిర్మాతల జీవిత చరిత్రలను మహాసభ సంచికలో వేయడానికికూడా ప్రయత్నాలు సాగుతున్నాయి. రచయితల తమ జీవిత వివరాలను సక్రమంగా వ్రాసి పంపాలని మహాసభ నిర్వాహకులు కోరుతున్నారు.

ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఇంగ్లీషులోనే జరపాలి మహాసభ సన్నాహక సంఘం కార్యదర్శి శ్రీ ప్రవాసరంజన్ జే. 43 సీతారాం హౌస్ పిఠాపురత్రా-9. అనే విలాసానికి ఉత్తరాలు వ్రాసి వివరాలు కనుక్కొనవచ్చును.

పాక్ పత్రికపై ప్రజల ఆగ్రహం

లాహోర్, సెప్టెంబరు 14

జాతీయ అవామీ పార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌పై అవాకులు, చెవాకులతో "అంజాం" అనే ఉర్దూ దినపత్రిక సంపాదకీయం రాసినందుకు క్రోధోద్విగ్నులైన ప్రజలు నేడు పత్రికా కార్యాలయంముందు ప్రదర్శనలు చేశారు. ఆ హడావుడిలో పత్రికా కార్యాలయం కిటికీలు, తలుపులు విరిగిపోయాయి. "అంజాం" అనేది ముస్లిలీగువారి పత్రిక.

భారత-కాశ్మీరుల సంపూర్ణ సంలీనం

కాశ్మీర్ నాయకుడు శ్రీ సాదిక్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

కాశ్మీర్ భారత దేశాలమధ్య సాన్నిహిత్యం పెంపొందాలనీ, అందుకుగాను భారతదేశ ఎన్నికల కమిషన్, సుప్రీంకోర్టుల అధికారాన్ని జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి విస్తరింపచేయాలనీ, కాశ్మీర్‌కు మిగిలిన భారతదేశ ప్రాంతాలకు మధ్య రాకపోకల విషయంలోవున్న ఆటంకాలను సడలించాలనీ, ప్రజాతంత్ర జాతీయ సమావేశ నాయకుడు శ్రీ సాదిక్ ఒక పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

కాశ్మీర్ వ్యవహారాలలో కేంద్రం జోక్యం చేసుకోవాలని కాశ్మీర్ జాతీయ ప్రజాస్వామిక సంఘటన వారిస్తున్నదా అని ప్రశ్నించగా, కాశ్మీర్ వ్యవహారాలలో కేంద్రం యరింత శ్రద్ధను చూపించాలని మాత్రమే తాము కోరిస్తున్నామని శ్రీ సాదిక్ అన్నారు.

శ్రీ సాదిక్‌తోపాటు పత్రికా గోష్ఠిలో పాల్గొన్న సంఘటన నాయకుడు శ్రీ ధార్ ప్రేమనాథ్ వివరిస్తూ, "పన్నముట్టుకోకు" అనే వైఖరిని కేంద్రం కాశ్మీర్ ఎడల ప్రదర్శించరాదని తాము కోరుతున్నామనీ, కాశ్మీర్ ప్రజలకు దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలకు మధ్య పొత్తు హృదయం పెంపొందేటట్లు అవసరమైన నిర్దిష్టచర్యలు తీసుకోవలసిందిగా ప్రస్తుత కాశ్మీర్ ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం ఒప్పించాలని అన్నారు.

ప్రస్తుత కాశ్మీర్ ప్రభుత్వం భావసత్యహక్కులను తుడిచిపెడ్తున్నదనీ భారతదేశ ఎన్నికల కమిషన్‌ను కాశ్మీర్‌కుకూడా విస్తరింపచేసి కాశ్మీరులో ఎన్నికలు జరుగుతున్నాయనీ, ఏతే కాశ్మీర్ రాజ్యాంగంలోనికొన్ని అంశాలు భారత రాజ్యాంగంతో విరోధిస్తున్నమాట కూడా వాస్తవమేనని, ఈ లోపాలు క్రమేణా తొలగించుకోవాలని అన్నారు.

శ్రీ సాదిక్ ఇంకా యిలా అన్నారు:

"నేను కాశ్మీరులో అమలులో వున్న న్యాయవిచారణ విధానం పాల అసంతృప్తిపరంగా వున్నది ఫానిస్ కోర్టులకు, సెషన్స్ కోర్టులకు స్వాతంత్ర్యం లేకుండా చేయడం వల్ల కార్యనిర్వాహక శాఖ పరిధిలో తీర్మానం ద్వారా తొలగించే అధికారం మంత్రివర్గానికి వుంది! అందుచేత కాశ్మీర్‌లో హైకోర్టు జడ్జీలను భారతరాజ్యాంగం కిత్యా నిర్మించాలని కోరుతున్నాం" అని అన్నారు.

భారతదేశ ఎన్నికల కమిషన్ అధికారాన్ని కాశ్మీర్‌కు విస్తరింపచేయడంవలన కాశ్మీర్ ప్రజల్లో ముస్లిం మెజారిటీ ప్రాంతాలు కాకుండా అనుమానం ఏర్పడగలదని కాశ్మీర్ ప్రధాని బక్షీ ప్రకటించడం కోచనీయమని సాదిక్ అన్నారు.

కాశ్మీర్‌లో పంచవర్ష ప్రణాళిక అమలు జరుగుతున్నతీరు లోపభూయిష్టంగా వున్నదని, సాదిక్ తీవ్రంగా విమర్శించారు. ప్లానింగ్ కమిషన్ కాశ్మీర్‌కు ఒక కమిటీని పంపాలని, ఆ కమిటీ పంచవర్ష ప్రణాళిక కాశ్మీరులో ఎలా అమలు జరుపుతున్నదీ పరిశీలించాలని అన్నారు.

జనరల్ తిమ్మయ్య మద్రాసు రెజిమెంటుకు సందేశం పంపారు.

వార్తాచర్చలు

త్వరలో ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

కైరో విషయమై నవనైనా అమెరికా రాయబారుల మధ్య చర్చలు లేపో ఎల్లంగో మొదలు కానున్నవని ఇక్కడ అమెరికా రాయబార కార్యాలయం వారి ద్వారా తెలియవస్తోంది.

ఉభయ దౌత్యవర్గాలమధ్య ప్రాథమిక పరిచయాలు సమర్థంగా సాగాయనీ, ప్రాథమిక చర్చలుకూడా సమర్థంగానే సాగుతున్నాయనీ అంటున్నారు.

ఈ ప్రాథమిక చర్చలు లేపటికి ముగిసినట్లయితే నైనా రాయబారి వాంగ్ పెంగ్‌కూ, అమెరికా రాయబారి జాన్‌సన్‌కు చర్చలు ప్రారంభిస్తారు.

బ్రిటన్ తోడ్పాటు

వాషింగ్టన్, సెప్టెంబరు 14

వార్తాచర్చలు ఏకారణంవల్లనైనా విఫలం అయితే బ్రిటన్ కనుసన్నలలో ఆ చర్చలను అమెరికా తరఫున కొనసాగించడానికి సిద్ధంగా వున్నట్లు ఇక్కడి రాజకీయవర్గాల వారంటున్నారు. బ్రిటన్‌కు నవనైనాతో దౌత్య సంబంధాలున్న విషయం పాఠకులకు విదితమే.

రాజీకి అమెరికా పథకం

తైవాన్‌పై దాడి చేయబోము అని నవనైనా హామీ ఇచ్చే పక్షంలో క్విమోయ్, మట్సూదీవులను వదులుకోవలసిందని అమెరికా చాంగ్ యూరాకు ఆదేశం ఇవ్వనున్నదని పశ్చిమరాజ్యాల దౌత్య వ్యవహార్తలు పొహిస్తున్నారు

అయితే వాషింగ్టన్‌లోనూ ఇటీవల కృశ్చేవ్‌కి వ్రాసిన లేఖలోనూ, మొన్న జేసిన ప్రసంగంలోనూ తన ప్రసక్తి ఎక్కడా లేదు.

ఆయుధ విసర్జనకు ప్రపంచసభ

లోక్‌సభలో అనధికార తీర్మానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

ఆయుధ విసర్జన, అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధ పాక్షిక మార్గాలను అన్వేషించేందుకు ప్రపంచ నిపుణుల సమావేశాన్ని భారత ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయాలని కోరుతూ పార్లమెంటు సభ్యుడు శ్రీ బ్రిజ్ రాజ్ ప్రతిపాదించిన అనధికార తీర్మానం లోక్‌సభలో త్వరలో చర్చించబడుతుంది. ఈ సమావేశంలో చర్చించటానికి లోక్‌సభ అంగీకరించిన ఏకైక అనధికార తీర్మానాల్లో ఇది వొకటి.

అణ్వస్త్ర పాటవపరీక్షలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించేందుకు బాండుంగ్ సమావేశ పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం ఒక సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెసు సభ్యుడు శ్రీ రఘువీరసింగ్ మరో అనధికార తీర్మానాన్ని ప్రతిపాదించారు.

కాంబేలో చమురు గని

సోవియట్ నిపుణుల కృషి

కాంబే, సెప్టెంబరు 14

సోవియట్, భారతీయ నిపుణులు కాంబేలోని చమురు గనిలో పరిశీలన అడుగుల లోతుకు వెళ్ళబోతున్నారు. ఇందుకు కావలసిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. నవంబరు మొదటి వారంలో నిపుణులు గనిలోకి దిగుతారు.

అని అన్నారు.

భారతదేశ ఎన్నికల కమిషన్ అధికారాన్ని కాశ్మీర్‌కు విస్తరింపచేయడంవలన కాశ్మీర్ ప్రజల్లో ముస్లిం మెజారిటీ ప్రాంతాలు కాకుండా అనుమానం ఏర్పడగలదన్న కాశ్మీర్ ప్రధాని బక్షీ ప్రకటించడం కోచనీయమని సాదిక్ అన్నారు.

కాశ్మీర్‌లో పంచవర్ష ప్రణాళిక అమలు జరుగుతున్నతీరు లోపభూయిష్టంగా వున్నదని, సాదిక్ తీవ్రంగా విమర్శించారు. ప్లానింగ్ కమిషన్ కాశ్మీర్‌కు ఒక కమిటీని పంపాలని, ఆ కమిటీ పంచవర్ష ప్రణాళిక కాశ్మీరులో ఎలా అమలు జరుపుతున్నదీ పరిశీలించాలని అన్నారు.

రేడియో

బుధవారం సెప్టెంబరు 17

విజయవాడ

ఉదయం: 6.40 భక్తిరంజని; రామదాసు కీర్తనలు; 7.15 ఎస్. వెంకటరావు: వీణ; మధ్యాహ్నం: 1.0 వాద్యసంగీతం ద్వారం వెంకటస్వామినాయుడు: వయొలిన్; 2.0 క్లారినెట్: నిలయ విద్వాంసులు; 2.20 ఉ. పా. విద్యార్థులకు; 3.0 మా. పా. విద్యార్థులకు; సాయంత్రం: 6.15 గ్రామస్థులకు; ఆధ్యాత్మ రామాయణము, కుటుంబ నియంత్రణ, శిశు ఆరోగ్యము ప్రణాళిక; 7.15 గ్రామస్థులకు పురాణ కాలక్షేపం; 7.30 స్వరాజ్యాభ్యుదయము; 8.0 హైద్రాబాద్‌నుండి రికార్డు; 9.15 ఎస్. వెంకటరావు: వీణ; 10.0 కె. రంగస్వామి; 10.30 సమాప్తి.

హైద్రాబాద్

ఉదయం: 7.15 విజయవాడ నుండి రికార్డు; 7.45 యెండిపోటలు: ఎస్. బాలమురళీకృష్ణ; మధ్యాహ్నం: 1.30 పి. యస్. లక్ష్మి; 2.0 ఉ. పా. విద్యార్థులకు; 3.0 మా. పా. విద్యార్థులకు; 3.30 సితార్: నిలయ విద్వాంసులు; సాయంత్రం: 6.15 విజయవాడనుండి రికార్డు; 8.0 శాంతంగారపురం సాటికి రచన: మునిమాణిక్యం నరసింహారావు; 11.0 సమాప్తి.

మద్రాసు - (బి)

ఉదయం: 7.15 వాద్యసంగీతం; మధ్యాహ్నం: 12.0 కార్మికులకు (తమిళము); 1.0 గీతమాలిక; 1.40 గీతమంజరి; 2.0 ఆకాశవాణి కార్డులు; 2.50 విజయవాడనుండి రికార్డు; సాయంత్రం: 6.15 గ్రామస్థులకు; 8.0 హైద్రాబాద్‌నుండి రికార్డు; 9.50 విరాళ సంగీతం; 10.15 రాధ, జయలక్ష్మి; 10.30 సమాప్తి.

బంగారు ధరలు

విజయవాడ, సెప్టెంబరు 15

[మధ్యాహ్నం గం॥ 1 తరువాత]

బంగారం ధరలు

నేటివి: పాత	108	0 0
కొత్త	107	8 0
నగరము	78	0 0
కెంపి: 100 తులములకు	185	8 0
తులము	1	14 0

ధాన్యం ధరలు

24 సెంటర్ల కొత్తది రు	29	0 0
కంకిపన్నాలు	26	8 0
12 సెంటర్లు	26	4 0
అక్కర్లు	25	8 0
కుడుపు	25	4 0
కోనాపురి	25	0 0

బియ్యం ధరలు

24 సెంటర్ల (కొత్తది) రు.	70	0 0
కంకిపన్నాలు	62	0 0
12 సెంటర్లు	59	8 0
అక్కర్లు	59	0 0
కుడుపు	58	0 0
కోనాపురి	57	0 0

అవరాల ధరలు

మినుములు 340 పౌ॥	51	0 0
కందులు	51	0 0
పల్లిపప్పులు (మూగాడి)	66	0 0
పచ్చిపెసలు 280 పౌ॥	69	0 0
పచ్చిపెసలు (పెట్టిన)	56	0 0
కనగలు (శేరాలి)	50	0 0
,, (కంకాలు)	48	0 0
ఉనిరాలు (90 పౌనులు)	22	0 0
ఉలవలు	45	0 0
ఆముదాలు	46	8 0
పంచదార (ఉయ్యూరు)	104	8 0
కొబ్బరిబూరా దబ్బా	39	6 0
పెద్దలి పుణుగు	11	4 0
పెద్దం ,, 4-0-0	6	4 0
మిర్చి ,, 17-0-0	19	0 0
పీరకల్లి ,,	2	9 0
తింతకాయ ,, 4-12-0	6	12 0
నువ్వులనూనె ,,	88	0 0
కేరళగనకర్ర 177 పౌ॥		
జగ్గయ్యపేట	72	4 0
కోదాడ	73	0 0
నూనె పుణుగు	18	14 0
,, కే॥ 160 పౌనులు	21	6 0
కొబ్బరినూనె 1000 పౌ॥	208	0 0
,, కొత్త	148	0 0
సంచులు 100	99	0 0
జిలో ఫార్వర్డ్ సెప్టెంబరు	92	4 0
కరువు 2 వ పట్టు	9	4 0
కరువు 3 వ పట్టు	10	4 0

పశ్చిమ బెంగాలులో కొంత భాగాన్ని పాకిస్తానుకు యిస్తూ ఇటీవల ప్రభుత్వం చేసుకున్న ఒడంబడికకు హిందూమహాసభ జాయకుడు శ్యాంప్రసాద్ తీవ్ర నిరసన తెలియజేశారు.

బూటకపు భూసంస్కరణలను వ్యతిరేకించండి

పాలకొండ తాలూకా కమ్యూనిస్టు మహాసభ పిలుపు

పాలకొండ, సెప్టెంబరు 10

పాలకొండ తాలూకా కమ్యూనిస్టు కమిటీ ప్రథమ మహాసభ ఈ నెల 7, 8 తేదీలలో పాలకొండ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో జరిగింది. మహాసభకు తాలూకాలోని వివిధ గ్రామాలనుండి ప్రతినిధులు హాజరయ్యారు. 7 వ తేదీ సాయంత్రం 9 గంటలకు పార్టీ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ దారపు గోవిందరాజులు గారు ఎర్రజండాను ఎగురవేశారు. మహాసభకు శ్రీ కోటగిరి వెంకటకూర్యారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ దారపు గోవిందరాజులు గారు ఆమ్నెస్టీ రాజకీయ తీర్మానాలు, పార్టీ నిబంధనావళినిగూర్చి స్పష్టంగా వివరించారు. తాలూకా కార్యదర్శి శ్రీ దారపు గోవిందరాజులు గారు ఎర్రజండాను ఎగురవేశారు. మహాసభకు శ్రీ కోటగిరి వెంకటకూర్యారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ దారపు గోవిందరాజులు గారు ఆమ్నెస్టీ రాజకీయ తీర్మానాలు, పార్టీ నిబంధనావళినిగూర్చి స్పష్టంగా వివరించారు. తాలూకా కార్యదర్శి శ్రీ దారపు గోవిందరాజులు గారు ఆమ్నెస్టీ రాజకీయ పరిస్థితి, ప్రజాసంఘాలు వాటి నిర్మాణంగూర్చి సభ్యులందరు చర్చలు సాగించారు.

నూటికి 80 మంది రైతులు, కూలీలు వున్న పాలకొండతాలూకాలో రైతు సంఘాన్ని నిర్మించాలని, కార్మికుల పట్ల జరుగుతున్న అన్యాయాలను కోపీకీలను అరికట్టించే, నిమిత్తం కార్మికసంఘ నిర్మాణం అత్యవసరమని, విద్యార్థుల సమస్యల పరిష్కారం విద్యార్థి సంఘాన్ని నెలకొల్పడం ముఖ్యమని తీర్మానించారు.

తాలూకా కమిటీ సభ్యులుగా శ్రీ నల్లబాటి జగన్నాథరావు, బలగ అప్పలనాయుడు, పక్కిపేటనుగోపాలరావు, పాడి శ్రీరాములు, కోటగిరి వెంకట కూర్యారావుగార్లను ఎన్నుకున్నారు. కార్యదర్శిగా శ్రీ బలగ అప్పలనాయుడు ఎన్నికైనారు.

కె. వి. సాయంత్రం 4 గంటల 30 నిమిషములకు సంతపేట్టలో బహిరంగ సభ జరిగింది. సభకు శ్రీ ముద్దన కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. బహిరంగ సభలో జిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ అబ్బాయి నాయుడుగారు, కేరళలో కాంగ్రెసు వారు ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణల గూర్చి ఇలా మాట్లాడుతూ, "కేడు కేరళలో కాంగ్రెసువారు కమ్యూనిస్టు ప్రభుత్వంపై గోరంతలు కొండంతలుగా చేసి ఆందోళనజరుపుతున్నారు.

"1962 వరకు కేరళలో కమ్యూనిస్టులు సురక్షితంగానూ, శాంతియుతంగానే, నివ్వెఱపోతంగానూ, పరిపాలించితే, యితర రాష్ట్రాలలో కాంగ్రెసు పరువు ప్రతిష్ఠ రోజు రోజుకూ అన్నగిలిపోతున్నదన్న భయముతో ఆందోళన కాంగ్రెస్ వారిని పీడిస్తున్నది. కేరళ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. మనం మంచి గుణాలు నేర్చుకోవడానికి ఇంకొక మంచివారు కావుండా చూడాలి" అనే మాటాన్ని అవలంబిస్తోంది అన్నారు.

తర్వాత జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ దారపు గోవిందరాజులుగారు మాట్లాడుతూ భూసంస్కరణలు కావాలి, కరెక్టు పరిమితికి అదనంగావున్న భూమిని పేదలకు పంచిపెట్టాలి అని మొట్టమొదటిగా ఆంధ్రలో నినాదాన్ని యిచ్చింది కమ్యూనిస్టు పార్టీయే నన్నారు. రాష్ట్రం నలుమూలలనుండి వచ్చిన ఒత్తిడికి తట్టుకోలేక ప్రభుత్వం భూసంస్కరణలు ప్రవేశపెడతామని ప్రకటించింది. అందరం సంతోషించాం.

కాని ఈ భూసంస్కరణల నిజస్వరూపం ఎటువంటిదో బయటపడ్డాం. ఒక వ్యక్తికి రూ॥ 10800 విలువ సాయం వచ్చే భూమికి తోడు, పై పరిమితిలో 3 వంతు భూమిని ఎత్తుగ్రాసానికి విడచిపెట్టడ యేదే కేవలం భూస్వాములకు రక్షణ కల్పించడమే. ఈ విధంగా భూస్వాముల ప్రయోజనాలను కాపాడి ప్రజా నీకాన్ని మోసగించే ఈ బూటకపు భూసంస్కరణలను వ్యతిరేకించాలి. సక్రమ పద్ధతిలో భూసంస్కరణలు జేయాలని మహాజన్లపై సంతకాలు పెట్టి ఆందోళన చేయండి అని విజ్ఞప్తి చేశారు.

24 వేలమంది మద్రాసు బువులిమిల్లు కార్మికులకు గత సంవత్సరానికి 2 నెలల జీతం బోనసుగా ఇవ్వాలని ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ తీర్పు.

ఇంటూరులో చంద్రశేఖరరావు విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు

ఇంటూరు, సెప్టెంబరు 18

ఇంటూరు గ్రామ పంచాయతీ అధ్యక్షులుగానూ, ప్రముఖ కమ్యూనిస్టు కార్యకర్తగానూ ఉంటూ ఇటీవల మరణించిన చంద్రశేఖరరావుగారి స్మారక నిధి కమిటీ ఈ నెల 10 వ తేదీ ఇంటూరులో ఏర్పాటు చేసింది. వారి విగ్రహాన్ని ఆవిష్కరించుటకు కమిటీవారు చందాలు వసూలు చేయాలనుకున్నారు - ఇప్పటికి వచ్చిన వాగ్దానములు సరదు వసూళ్ళమైతే రు 425 అ. అభిమానులంతా తమశక్తి కొలది దిగువ అడ్రసుకు ధనరూపేణా సాయపడాలని కమిటీ వారు కోరుతున్నారు.

చంద్రశేఖరరావు స్మారకనిధి కమిటీ,

కోశాధికారి: మనిని అక్కయ్య,

ఇంటూరు, పోస్టు తెనాలి,

తొండంగి జిల్లాకు కేంద్రం చెందపూడికి తరలింపు

తొండంగి, సెప్టెంబరు 11

తునితాలూకా కమ్యూనిస్టుకమిటీ క్రింది ప్రకటన చేస్తోంది:

తూర్పు గోదావరి జిల్లా తుని తాలూకా తొండంగి గ్రామంలో గత సంవత్సరం అక్టోబరులో తొండంగి జిల్లాకు ప్రారంభోత్సవం జరిగింది. జిల్లాకు కావలసిన ఆఫీసులకు ఉద్యోగుల నియామకానికి తొండంగి ప్రజలు ఎన్నో ఇబ్బందులకు లోనై ఏర్పాట్లు చేశారు.

జిల్లానింగు కమిటీవారు కూడ భవన నిర్మాణానికి తగు ఏర్పాట్లు చేస్తూవున్నారు. కాని హఠాత్తుగా ఈ నెల 5 వ తేదీన జిల్లా కలెక్టరు వారికార్యాలయం తొండంగి జిల్లాను చెందపూడి గ్రామానికి తరలించమని ఆజ్ఞలు వచ్చినవి. ఈ చెందపూడి గ్రామము ఈ జిల్లాకు గ్రామములకు ఈ తాలూకాకు చివరన పెద్దాపురం తాలూకాకు సరిహద్దులోవుంది.

ఈ చెందపూడి గ్రామమునకు జిల్లాకేంద్రాలోనున్న 2, 3 గ్రామములు తప్పించి మిగతా గ్రామములు యించుమించు 10, 12 మైళ్ళ దూరములో నున్నవి. కాలిబాట రహదారులు లేని గ్రామాలనుండి ఒక మూలనున్న ఈ చెందపూడి గ్రామమునకు జిల్లా కేంద్రాన్ని తరలించడం అన్యాయం. అధికారులలో పలుకుబడిని ఉపయోగించి యీ మార్పు చేయించినట్లు యీ జిల్లాకు లోని ప్రజలు అనుమానిస్తున్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునరాలోచించాలని కోరుతున్నాము.

రామచంద్రపురం హరిజన హాస్టలు

ప్రభుత్వ యాజమాన్యం

రామచంద్రపురం, సెప్టెంబరు 10

నేడు తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురంలో, సుప్రసిద్ధ సంఘ సేవాపరాయణులు శ్రీ తాలి వాడపల్లి గారు నిర్వహిస్తున్న ఆదియాంధ్ర బాలికల వసతిగృహాన్ని, ఆదియాంధ్ర బాలుర వసతిగృహాన్ని ప్రభుత్వం తమ యాజమాన్యం క్రిందికి తీసుకొంది. ఈ వసతిగృహమును 1930 వ సంవత్సరంలో స్థాపించి ప్రభుత్వ సహాయము లేకనే శ్రీ వాడపల్లిగారు నిర్వహించారు. 1947 లో మాత్రమే ప్రభుత్వము గుర్తించి గ్రాంటులు ఇచ్చింది.

బాలికల వసతి గృహములో 125 మంది ఉంటారు. బాలుర వసతి గృహములో 145 మంది ఉంటారు. ఈ సందర్భంలో బహిరంగసభ జరిగింది. రెండు వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులు, పురప్రముఖులు, పురజనులు, సభకు విచ్చేశారు. తాలి వాడపల్లిగారు సభకు అధ్యక్షత వహించారు.

కాకినాడ తాలూకా వరద బాధితుల స్థితి

కాకినాడ, సెప్టెంబరు 8

కాకినాడ తాలూకా కమ్యూనిస్టు పార్టీ కమిటీ తరఫున వరద ప్రాంతాలలో పర్యటించి వచ్చిన కార్యదర్శి శ్రీ యం. వి. నారాయణరావు, కమిటీ సభ్యులు శ్రీ సత్యనారాయణ, శ్రీ లక్ష్మీపతిరాజు, శ్రీ కె. సి. రావు మధ్యులు బాధితులకు ప్రభుత్వం చేయవలసిన సహాయం గురించి అడ్డాలపెట్టుతగారికి యీనాడు ఒక మెమొరాండం సమర్పించారు. అందు వరదల ఉధృతంలో అపార్థపాటి చేసిన జోక్యాన్ని, కమ్యూనిస్టులను అభినందించారు.

ప్రధానంగా ఈ విషయాలు తెలియజేసారు.

వరద తగ్గుముఖం పట్టగా యివ్వవ్యవసాయ కూలీలకు పని అటు లేనే లేదు. అందువలన, కడుపు నిండా అన్నం లభించక పూర్తిగా పాడైపోయాయి. రెండవ పంటకు విత్తనాలు లేవు. కాని నెలరోజుల పైబడియే వరకు గొంగడిపూడుకు, పేనుబండ మొదలగు జబ్బులు వచ్చినవి. వచ్చిన పెసర అడలిపోయింది. పేనుపెసరకు మంచి పూతసమయం. పేనుండవల్ల పూత పూయలేదు. అధికవర్షాలవల్ల అదీ పాడయింది.

ఇక తేవరకొండ తాలూకా మొత్తంగానూ, దాని సామీపంలోవున్న మిర్యాలగూడెం తాలూకా వళుక్కి, రామదుగు రెవిన్యూ సర్కిల్స్‌లోనూ, నల్లగొండ తాలూకా కనగలు, వందూరు రెవిన్యూ సర్కిల్‌లోనూ గత సంవత్సరం వర్షాలులేక అన్ని పంటలూ సర్వనాశనమై పోయినవి. దాదాపు 8 నెలలుగా పశువులకు దూరదూర ప్రాంతాలనుండి బరిగడ్డి తెచ్చుకుంటున్నారు. మైన ఉదహరించిన ప్రాంతాల పరిస్థితి ప్రభుత్వం గమనించి కూడా కేవలం రాజకీయ దృష్టితో తేవరకొండ తాలూకాను మాత్రమే కరవు ప్రాంతముగా ప్రకటించింది. అక్కడ మాత్రం కొద్దులు వాయిదా చేసి వేశారు కాని రద్దు చేయలేదు.

ఈ సంవత్సరం కూడా యీ ప్రాంతములో వర్షాలు లేవు. తడి పాడి జల్లులతోనే గడిచిపోతున్నది. డిండీ ప్రాజెక్టు ప్రాంతములో సైతం నీరులేక సాగు జరగలేదు. అటు నాగార్జునసాగర్ నీరు దొరకడంలేదని వార్తలొస్తున్నాయి.

మిగిలిన నల్లగొండ, మిర్యాలగూడెం, రామన్నపేట తాలూకాలలో చాలా చెరువులకు నీరు రాలేదు. వచ్చిపాయే జల్లులతోనూ, బావుల ఆధారముతో మాత్రమే వరి సాగు జరిగినది.

ఎక్కడైనా ఆలస్యంగా నీరు వచ్చినా తడవడం దాటిపోయింది.

ఈవిధంగా జిల్లా అంతటా వర్షాలులేకపోవడంవల్లనో, లేక అధిక వర్షాలవల్లనో పంటలన్నీ నష్టపోతుంటే ప్రజలకు సాగుబాధలు పడుతున్నారు. వ్యవసాయ అవసరాలకు అప్పులు దొరకుటలేదు. పేద ప్రజలకు పనులు దొరకడంలేదు. గింజ నిలువవున్నవారు ఎవ్వరికీ పుట్టనివ్వటములేదు. సాధారణ రైతులుకూడా తవ్వనాను (నాము) పెడతామన్నా పొలాలు పుట్టనివ్వడంలేదు.

ఈ సంవత్సరము కోఆపరేటివు సంఘాలలో రైతులు ఎగ్గొట్టిన గ్రామాలలోనే బేరాలు. అప్పులు మంజూరయి 3, 4 నెలలు దాటిపోతున్నప్పటికీ సహకారశాఖవారు ఇంతవరకు అప్పులు యివ్వడంలేదు. జిల్లాలో ఇప్పటికి మంజూరు అయిన అప్పులు దాదాపు రు 10 లక్షల వరకు వున్నవి. వీటిలోరకు ప్రజలు ఎదురు చూస్తున్నారు కాని సహకార సంస్థ వారు సమాధాన నిరాకరణకు పూనుకున్నారు. పాలకొల్లు యీ సంస్థలో చేసిన వారిని తొలగిస్తే చేయడమేకాక దర్జారకు చేరనివ్వడంలేదు. తిండికొరత వల్ల అంటువ్యాధులు ప్రారంభమైనవి. గడచిన రెండు నెలలుగా జిల్లాలో, కలరా ఉధృతంగా ప్రతి గ్రామానికి వ్యాపించింది. పరిస్థితి ఎంతవరకు పోయిందంటే దాదాపు దర్జా మొదలుకు గ్రామాలలో కలరా వచ్చి ప్రక్క గ్రామాలకుకూడా పాయ్యే వీలులేక తిండికి అల్లాడిపోతున్న ప్రజలు కొట్లకు తాళాలు వేసుకొని ప్రక్క గ్రామంలో వుంటున్న పొలాలకు కొట్టును పగులగొట్టి ప్రజలు వెళ్ళిబుచ్చుతున్నారు. లూటీ జేయకుండా పోలీసు వారందరినీ పట్టి తెచ్చి గింజలు కొక్కమని చిత్రహింసలు పెడుతున్నారు. పరిస్థితి యిలాగే వుంటే చాలా ప్రదేశాలలో యిలాంటి పరిస్థితే రావచ్చు అనిపిస్తూవున్నది.

కాబట్టి ప్రభుత్వం ఇంకా మించుగా జిల్లా అంతటా ఏర్పడ్డ యీ పరిస్థితిని గురించి యీ క్రింది సమస్యలు తక్షణమే తీసుకోవాలని కోరుతున్నాము.

తేవరకొండ తాలూకాలోనే కాకుండా నల్లగొండ, చెలకుర్తి, దేవరకొండ, కనగల్లు రెవిన్యూ సర్కిల్స్‌కు కరవు ప్రాంతంగా ప్రకటించాలి.

మిగిలిన జిల్లాను కొంతప్రాంతంగా ప్రకటించాలి. డెల్టా అంతటా వ్యాపారపంట కిస్తులతోనూ, శిస్తు రెమిషన్ ప్రకటించాలి.

కనుపు పనులు, వరద పనులు కల్పించి పేద, వ్యవసాయ కూలీ ప్రజలకు తక్షణసాయం తీసుకోవాలని కోరుతున్నాము.

పశువులకు గడ్డి, పశుగ్రాసం, పశువులకు నీరు, పశువులకు మందులు, పశువైద్యశాలలు ఏర్పాటు చేయడం, పశువులకు ఇన్సూరెన్సు చేయడం, పశువులకు పాలు, పశువులకు పాలు, పశువులకు పాలు

కేరళలో భద్రతారాహిత్య పరిస్థితి కొనసాగుతున్నదట

కాంగ్రెసు కార్యవర్గ తీర్మానం: ఇది పాడిన పాటేనని శ్రీ అజయ్‌ఘోష్ విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

కేరళరాష్ట్రంలో భద్రతా రహిత పరిస్థితి కొనసాగుతూండటం తమకు తీవ్రాందోళన కల్గిస్తున్నదంటూ కాంగ్రెస్ కార్యవర్గంవారు నేడొక తీర్మానం చేశారు.

ఈ తీర్మానం తమకు ఎంతమాత్రం ఆశ్చర్యం కల్గించలేదని, కేరళ గురించి కాంగ్రెస్ నాయకులు ఇంతవరకు చెబుతూ వచ్చిన అభిప్రాయాలే మళ్ళీ చెప్పారనీ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ ఇందుపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

కేరళ ప్రభుత్వం పక్షపాత వైఖరి వహించిందనీ, అది న్యాయ చట్టాలకు అనుగుణంగా ఉండటం లేదని కాంగ్రెస్ కార్యవర్గంవారు తమ తీర్మానంలో ఆరోపణ చేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు కేరళ నుండి తిరిగివచ్చి సమర్పించిన నివేదికపై రెండుగంటలు చర్చించిన అనంతరం ఈ తీర్మానం చేశారు. రెండు రోజులుగా జరుగుతున్న కార్యవర్గ సమావేశం నేటితో ముగిసింది. తీర్మానంలో ఇంకా ఈవిధంగా ఉంది

"కేరళ పర్యటన గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు తమ నివేదికను చూచారు. కేరళలో భద్రతారాహిత్య పరిస్థితి కొనసాగుతున్నందుకు కార్యవర్గం తమ తీవ్రాందోళనను వ్యక్తం చేస్తున్నది. కాంగ్రెసు వాదులైన, ఇతర కమ్యూనిస్టేతరులైన వాదులు, పాత్రికేయులన్నా లుసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పక్షపాతంతో కూడుకొనుంది. న్యాయ చట్టాలకు అనుగుణంగా ఉండటం లేదు. హింసాకాండకు గురిఅయిన వారికి తమ సానుభూతి అందజేయవలసిందిగా కాంగ్రెస్ కార్యవర్గం రాష్ట్ర కాంగ్రెస్‌ను కోరుతుంది"

చర్చల సందర్భంలో కేరళలో కాంగ్రెస్ అనుసరించ వలసిన నూతన విధానం గురించి అనేక సూచనలు చేశారని తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ అనుసరించ వలసిన విధానంగురించి నేడు జరిగిన చర్చల దృష్టిలో పెట్టుకొని, ఆ రాష్ట్ర కాంగ్రెసు నాయకులతో చర్చించి కొద్ది రోజులలో ఒక కార్యక్రమం తయారుచేయవచ్చునట.

చర్చలలో పాల్గొన్నవారిలో ప్రధాని నెహ్రూ, హోంశాఖమంత్రి శ్రీ పంత్ మొదలైన వారున్నారు.

శ్రీ అజయ్ ఘోష్ ప్రకటన

కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ కాంగ్రెస్ తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ కాంగ్రెస్ నాయకులు కేరళపై పాడినపాటనే తిరిగి పాడారనీ, అందుచేత ఈ తీర్మానం తమకు ఆశ్చర్యం కల్గించలేదనీ అన్నారు. కేరళలోని ఇతర పార్టీలను, కాంగ్రెస్ వాదులను కాంగ్రెసు కార్యవర్గం ఏమాత్రం విమర్శించక పోవటం కాస్త ఆశ్చర్యకరంగా ఉందన్నారు.

వ్యవసాయ సహకార సంఘాలు

కాంగ్రెస్‌కార్యవర్గ తీర్మానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

ఆహార మండలాలుగా కేరళాన్ని నిర్మించటం ప్రయోజనకరంగానే ఉందనీ, దీనిని నిలుపరచాలనీ కాంగ్రెస్ కార్యవర్గం వారు నేడు తీర్మానించారు. ఆహార అధికోత్పత్తికి గాను వ్యవసాయ సహకార సంఘాలను విరివిగా నెలకొల్పాలనీ, ఎరువులను విరివిగా సరఫరా చేయాలనీ సూచించారు.

వీగ్రామాలనిశాగ్రామానికి ఉత్పత్తి అవ్వాలి నిర్ణయించి ఉత్పత్తి, సరఫరా, అవసరాలను చూసి లెక్కలు తయారు చేయాలి.

సహకార సంఘాల విషయమై ఇప్పటున్న చట్టాలను సవరించాలి. ధారాళంగా కొత్త సంఘాల నిర్మాణానికి అనువుగా నిబంధనలు తయారు చేయాలి.

రైలు ప్రమాదం

మద్రాసు, సెప్టెంబరు 14

ఒంగోలు పెద్దారావు క్రీమ్లకు సమీపాన గూడ్సురైలుబండి బట్టాలుతప్పిన దనున కొంతమేర రైలుమార్గం చెడిపోయింది. అందుచేత బస్సుల రాకపోకలకు ఎనిమిదిగంటలు అంతరాయం కలిగింది.

పాత్రికేయుల మహాసభ

(1 వ పేజీ తరువాయి)

తమప్రసంగంలో పేర్కొన్నారు.

పత్రికా రచయితల సమస్యలు ఒక విధంగా మొత్తం సమాజానికంతటికీ సంబంధించిన సమస్యలు కనుక, ప్రజలుకూడా పాత్రికేయుల పోరాటానికి తోడ్పడాలని శ్రీ చతుర్వేది విజ్ఞప్తి చేశారు.

శ్రీ వావిలాల ప్రసంగం

తర్వాత శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రసంగిస్తూపత్రికా రచయితలు ప్రజల సమస్యలను గురించి ఎక్కువగా శ్రద్ధ వహించి పత్రికల్లో ప్రచురిస్తూవుండాలన్నారు. రచయితలు వ్రాసే భాష పటిష్టంగా వుండాలనీ, ప్రజలు ఆ భాషను ప్రమాణంగాతీసుకుంటూ వుంటారనీ అన్నారు. ప్రభుత్వం ఇచ్చే సహాయంకోసం పత్రికలు చూస్తుంటే ప్రభుత్వం ఇచ్చేవార్తలనే పత్రికలు ప్రకటించ వలసి వుంటుందని కూడా ఆయన అన్నారు.

తర్వాత ప్రజాసేవ ముఖ్య సంపాదకులు డాక్టరు తెన్నేటి వెంకటు శేషచలపతిరావు, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ జంధ్యాల దక్షిణామూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

ఆహ్వాన సంఘం తరఫున ఉపాధ్యక్షులు, విశాలాంధ్ర సంపాదకులు శ్రీశాస్త్రిగడ్డ రాజగోపాలరావుగారు మాట్లాడుతూ సభను జయప్రదం చేయటానికి తోడ్పడిన వివిధవ్యక్తులకు, సంస్థలకు కృతజ్ఞత తెలిపారు.

మహాసభ తీర్మానాలు

జిల్లా తాలూకా కేంద్రాలలోని విలేఖరుల పరిస్థితి చాలా కోదగినదిగా వుందనీ, వారిపట్ల పత్రికాధిపతులు చాలా అన్యాయంగా ప్రవర్తిస్తున్నారనీ, ఈ విషయాన్ని అఖిల భారత పాత్రికేయుల సమాఖ్య గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలనీ ఒక తీర్మానం చేశారు.

పోటీ సంఘాలు పెట్టటం ద్వారా పాత్రికేయుల మధ్య చీలికలు తెచ్చిపెట్టడానికి పత్రికాధిపతులు పాల్గొన్న చర్యలను మరొక తీర్మానంలో నిరసించారు. 'హిందూ' పత్రిక శనివారపు పోరాటాన్ని అభినందిస్తూ తీర్మానించారు.

యు. పి. వార్తాసంస్థ పరిస్థితి చాలా దుస్థితిలో పడిపోయినందుకు ఆందోళన వ్యక్తంచేస్తూ, వెంటనే కార్పొరేషన్‌ను స్థాపించి, ఈ వార్తా సంస్థను స్వాధీనం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

పత్రికా రచయితలకు వైమానిక ప్రయాణంలో సౌకర్యాలు కల్పించినందుకు రైల్వేబోర్డుకు, ఆంధ్రప్రదేశ్ పాత్రికేయుల సంఘ కార్యాలయానికి భవనం ఒసగినందుకు ఆంధ్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానాలు చేశారు. వైమానికోద్యోగులకు కేటాయించిన సౌకర్యాలవంటివాటి కోసం రాష్ట్ర ప్రభుత్వాలుకూడా ఆర్. టి. సి. ద్వారా కలుగజేయగలని కోరారు.

గఫర్‌ఖాన్ విడుదల

లాహోరు, సెప్టెంబరు 14

జాతీయ అవామీపార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్‌ను రెండు ప్రభుత్వం నేడు విడుదల చేసింది.

గఫర్‌ఖాన్‌ను వెంటనే విడుదల చేయాలని పశ్చిమ పాకిస్థాన్ ముఖ్యమంత్రి కైదీగ్‌ఖాన్ పంపిన ఉత్తర్వుల మేరకు ఈ విడుదల జరిగింది.

పాత్రికేయులకు 'విశాలాంధ్ర' తేనీటి విందు

విజయవాడ, సెప్టెంబరు 14

విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ పాత్రికేయుల తృతీయ మహాసభకు హాజరైన ప్రతినిధులందరికీ నూతనంగా 'విశాలాంధ్ర' నిర్వాహకుల పత్రికా కార్యాలయంలో నేటి సాయంత్రం 5-30 గంటలకు తేనీటి విందు జరిపారు.

పాత్రికేయుల మహాసభ ప్రారంభకులు శాసనసభ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, మహాసభ అధ్యక్షులు శ్రీ కె. వి. చతుర్వేదిగారు, శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు, శాసనమండలి ప్రతిపక్ష నాయకులు శ్రీ మర్రి చెంచయ్యగారు, శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజుగారు, ప్రదేశ్ కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీచంద్ర రాజేశ్వరరావుగారు, పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావుగారు, మహాసభ ప్రతినిధులు ఈ విందుకు హాజరయ్యారు.

పాత్రికేయుల ప్రతినిధులంతా విశాలాంధ్ర కార్యాలయంలోని వివిధ విభాగాలను సందర్శించారు.

తుపాను ప్రమాదం తెలిపే రాడార్ యంత్రం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

తుపాను ప్రమాదాన్ని తెలిపే రాడార్ యంత్రానికి ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు. దీనికి 15 లక్షల వైచిలుకు వ్యయం అయింది. దాదాపు మూడు వాట్లు వందల మైళ్ళదూరంవరకు రేడియో తరంగాలను పంపి వాతావరణ పరిస్థితులను తెలుసుకొనగలదు. వాట్లు గంటలమందు తుపాను హెచ్చరిక యివ్వడానికి వాతావరణ శాస్త్రజ్ఞులకు ఈ యంత్రం తోడ్పడుతుంది.

చైనాపై దాడికి అమెరికా సన్నద్ధత?

కిన్‌మెన్, (క్వెమోయ్) సెప్టెంబరు 14

చాంగ్ యుహ్ ద్వీపాలు ఈశాన్య చైనా దిగ్బంధాన్ని పిల్చుకొని, క్వెమోయ్ దీవికి అదనపు సైన్యాలు చేరుకుంటున్నవని క్వెమోయ్‌లోని రాయిటర్ విలేఖరి తెల్పుతున్నాడు.

పన్నెండు చిన్నా చానలు ఆయా ధ్వీపాలను క్వెమోయ్ దీవికి చేరవేసినవనీ, అమెరికా యుద్ధనౌకలు దీవితీరానికి 8 మైళ్ల గజాల దూరంగా నిలబడి వున్నవనీ ఆ విలేఖరి వ్రాస్తున్నాడు.

చైనా భూభాగంపై విమాన దాడులు ప్రారంభించటానికి అమెరికా నూపర్ సాబర్ బాంబర్లు, జెట్ బాంబర్లు తైవాన్ జలసంధి ప్రాంతంలో సిద్ధంగా వున్నవని తైపే నుండి వస్తున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది. అయితే ఈ వార్తలను అమెరికా సైనికాధికారులు ఇంకా ధృవపర్చలేదు.

చైనా దిగ్బంధనాన్ని చీల్చుకలిగామని కొమింటాంగ్ సైనికాధికారులు చెప్తున్నారు.

క్వెమోయ్‌లో గల లక్ష సైనికులకు కొమింటాంగ్ సైనికులు మందుగుండు కరువై, నానా అవస్థలుపడుతున్నారు

క్వెమోయ్‌పై కాల్పులు సాగించటానికి చైనా భూభాగంపై భారీ ఫిరంగులను నెలకొల్పుతున్నారనీ, ఈ ఫిరంగుల ధాటికి తట్టుకోగల్గిన చోట తమకులేదనీ కొమింటాంగ్ అధికారులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు.

న్యూయార్కుకు మీనన్ పయనం

లండన్, సెప్టెంబరు 14

భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఐరాస సర్వసభ్య సమావేశంలో పాల్గొనడానికి నేడిక్కడనుంచి మీనన్ న్యూయార్కుకు బయలుదేరారు.

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఢిల్లీలో ఆకలియాత్ర

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన నేడిక్కడ ఆకలియాత్ర జరిగింది. ఆహారధాన్యాల ధరల పెరుగుదల విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడానికి జరిపిన ఈ ప్రదర్శనం ఎర్రకోటవరకు సాగింది. అక్కడ జరిగిన సభలో గోధుమ ధరలు తగ్గించాలనీ, చౌకడిపోలు తెరవాలనీ కోరుతూతీర్మానాలు చేశారు.

ప్రజా సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన కూడా నేడు ఒక సభ జరిగింది. ఆహారధాన్యాల ధరలు తగ్గించాలని సభలో తీర్మానించారు.

అచ్చు పరిశ్రమ పాఠశాల

హైదరాబాద్, సెప్టెంబరు 14

ప్రభుత్వం అచ్చు సాంకేతిక పద్ధతుల బోధనకు ఒక పాఠశాల నెలకొల్పి, అచ్చు నిపుణులను తయారు చేయాలని కోరుతూ ముద్రాపకుల సదస్సులో తీర్మానించారు.

రెండురోజులుగా సాగుతున్న యీ సదస్సు ఇక్కడ నేటితో ముగిసింది.

ఈ అచ్చు పాఠశాలలో శిక్షణ పొందేవారికి విద్యార్థి వేతనా విధానాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

సదస్సులో మొత్తం 12 తీర్మానాలు చేశారు.

ప్రెస్సులలో కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించాలనీ, అమలు చేసే నిర్ణయం వారుచేసినదనిపుట్టి వుండాలనీ ఒక తీర్మానంలో కోరారు. ఈ కనీసవేతనాలను నిర్ణయించేటప్పుడు ప్రాంతీయ ప్రాదేశిక జీవన పరిస్థితులతో సంప్రదించాలని కోరారు.

మిల్లెట్లన్నా ఎక్కువధరకు కొనితేం అమ్ముతున్నారనీ, కనుక ప్రభుత్వం ఆహార పదార్థాల ధరలు తగ్గించి, ధరలు అదుపులో పెట్టి సమర్థత పెంచుకోవాలని అఖిలభారత పింటింగ్ మహాసభ కార్యవర్గం కోరింది.

కార్మికులు ఏర్పరచే సంఘాలు ప్రకటించాలని కోరారు.

ప్రభుత్వం తమ అచ్చుపనులను రాష్ట్రంలోని ప్రెస్సులకే ఇవ్వాలని కూడా కోరారు. పని పూర్తి అయిన రెండు వారాలలో బిల్లు బాకీపడు 90 శాతం చెల్లించాలనీ, అతిత్వరితం రెండు నెలలలో మిగతా సొమ్ము చెల్లించాలనీ సూచించారు.

ఇటీవల ఫ్యాక్టరీచట్టానికి చేసిన సవరణవల్ల చిన్న ప్రెస్సులకు నష్టం వస్తున్నదని కనుక ఆ సవరణను రద్దు చేయాలని కోరారు.

రాష్ట్ర ముద్రాపకుల సంఘానికి నిబంధనావళిని తయారుచేయడం కోసం ఒక ఉపసంఘాన్ని నియమించారు. (వి. వి.)

అధ్వాన్నమౌతున్న ఆహార పరిస్థితి

హిందూమహాసభ ఆందోళన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

దేశంలో ఆహార పరిస్థితి అధ్వాన్నము అవుతున్నందుకు అఖిలభారత హిందూమహాసభ కార్యవర్గం తన ఆందోళన ప్రకటించింది. కాంగ్రెసు ప్రభుత్వం అశక్తిమైన విధానాన్ని అనుసరించడం, ఈ పరిస్థితికి మూలకారణమని ప్రకటించింది.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎ. పి. జైన్ వెంటనే రాజీనామా యివ్వాలని తీర్మానించింది. కేంద్రంలోనూ, రాష్ట్రాలలోను ఏర్పడే అఖిలపక్ష సమిష్టి మంత్రివర్గాలు ఏమీ లేదని ప్రకటించింది. తిండి గింజలకు వ్యాపారమైన ధరకు ప్రభుత్వం ప్రజలకు అమ్మివేయాలనీ, వర్తకులనుండి ధాన్యపు నిల్వలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనీ అఖిలభారత హిందూ మహాసభ కార్యవర్గం కోరింది.

ఇంకా 22 సంవత్సరాలు పూర్తయి మీద నియమయినందుకు ఉడిపోయాయని ఢిల్లీ వార్త.

రాజకీయ హత్యలు

(1 వ పేజీ తరువాయి)

వెంకటరెడ్డిగారి మీద హత్యాప్రయత్నం జరిగింది. వర్తికొండ తాలూకా హోనూరు, నందికొట్కూరు తాలూకా వెలుగోడులోనూ రెండు హత్యలు జరిగినవి.

కర్నూలుజిల్లాలో ఏర్పడిన ఈ వీభత్స వాతావరణాన్ని ఇంకా ఏమాత్రం కొనసాగనీయగూడదనీ, ఆంధ్ర ప్రభుత్వం వెంటనే కలిగి సమగ్ర విచారణచేసి పరిస్థితులను చక్కదిద్దడానికి తగు చర్యలు తీసుకోవాలనీ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుకమిటీ కార్యవర్గం కోరుతోంది. ఈ పరిస్థితులను చక్కదిద్ది మంచి వాతావరణం ఏర్పరచడంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు నాయకులమీద పెద్ద బాధ్యత వున్నదని ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ అభిప్రాయపడుతూ ఉంది. జిల్లాలోని కలుషిత వాతావరణాన్ని పోగొట్టి మంచి వాతావరణం ఏర్పరచడానికి అన్ని పార్టీలవారు ఇతర ప్రముఖులూ కలిసి పనిచేయాలనీ కోరుతూ ఉంది. తన వంతు బాధ్యత నిర్వహించడానికి ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గం సిద్ధంగా ఉన్నదనీ స్పష్టపరుస్తూ ఉంది.

ఆగ్నేయాసియా కూటమి

లండన్, సెప్టెంబరు 14

బాంకాక్‌లో సెప్టెంబరు 1 నుంచి 18 వరకు జరగనున్న ఆగ్నేయాసియా కూటమిసభ ఆశయం ఆగ్నేయాసియా దేశాల ప్రజలను కన్వించడమేనని వియత్నాం ప్రజారిపబ్లిక్ సైనికశాఖ ప్రతినిధి ఒక ప్రకటన చేసినట్లు నవజైనా వార్తాసంస్థ ప్రచురించింది.

తైవాన్ ప్రాంతంలో అమెరికావారి దురాక్రమణ చర్యలద్వారానూ తబనాన్ తోడ్పాటునుంచి వైదొలగడానికి బ్రిటన్, అమెరికాల విముఖతద్వారానూ ఉద్రిక్తత పెచ్చరిల్లిన ఈ సమయంలో ఆగ్నేయాసియాకూటమి సమావేశ మవుతోంది.

ఆసియా తదితర ప్రజానీకాన్ని ఎదుర్కొంటున్న యుద్ధప్రమాదాన్ని ఈ సమావేశం యింకా తీవ్రతరం చేస్తుంది.

అమెరికా సామ్రాజ్యవాదుల నాయకత్వాన ఈదురాక్రమణ సైనిక కూటం సాగిస్తున్న కుట్రలను, కవ్వింపులను వియత్నాం రిపబ్లిక్ తీవ్రంగా ఖండిస్తున్నది.

అమెరికా సామ్రాజ్యవాదులూ ఈ దురాక్రమణ కూటం సభ్యులూ మరో యుద్ధాన్ని కొనితెస్తే వియత్నాం ప్రజలూ ఇతర సోషలిస్టు దేశాల ప్రజలూ వారికి తగురీతిగా బుద్ధిచెప్పగలరు అని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికా పాటవ పరీక్షలు

వాషింగ్టన్, సెప్టెంబరు 18

వచ్చేవారం నెవాడాలో అమెరికా అనేక అణ్వాయుధ పాటవపరీక్షలు జరప సంకల్పించింది. ఈ పరీక్షలను నిలుపుదలచేయవలసిందని అమెరికా శాస్త్రజ్ఞుల సమాఖ్యవారు నేడు అధ్యక్షుడు ఐసన్‌హోవర్‌కి విన్నవించుకున్నారు.

ఈ సమాఖ్యలో 2200 మందికి పైగా శాస్త్రజ్ఞులున్నారు.

పాటవపరీక్షలని పేరిట విషయంలో ప్రపంచపు రాజ్యాలమధ్య సర్వత్రా రగబోయేముందు ఇలాంటి పాటవపరీక్షలు జరపడంవల్ల మన చిత్తశుద్ధిని ప్రపంచం శంకించే అవకాశం కలదని వారా విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

న్యూయార్క్, సెప్టెంబరు 14

భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి మాంట్రియల్‌లో జరగనున్న కామన్వెల్త్ ఆర్థిక మహాసభలో పాల్గొనడానికి నేడిక్కడనుంచి విమానంలో బయలుదేరారు.

ఆయనక్కడ వుండగా ఆర్థిక వ్యవహారాలపై ప్రభుత్వ ప్రతినిధులతోను, పెట్టుబడిదారులతోను చర్చలు జరిపారు.

రేపు ప్రభుత్వ పారిశ్రామికవిధానం

శ్రీ కె. వి. గోపాలన్ వివరణ

తిరువనంతపురం, సెప్టెంబరు 15

యాజమానులకు - కార్మికులకు ముఖ్య శాంతియుత సంబంధాలను నెలకొల్పడానికి కాయకష్టం పాటుపడటమే కేరళప్రభుత్వ పారిశ్రామిక విధాన సారాంశమని పరిశ్రమల మంత్రి శ్రీ కె. వి. గోపాలన్ నేడిక్కడ చెప్పారు.

కేరళలో ప్రస్తుతం గల పరిశ్రమలను పెంపొందించడం, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో కొత్త పరిశ్రమలను నెలకొల్పే సమస్యను పరిశీలించడంకోసం నేటి పునరుదయం యిక్కడ కేరళ పెద్ద పారిశ్రామికుల సభ ప్రారంభమైంది. కేరళ నలుమూలలనుంచీ వచ్చిన సుమారు 60 మంది పారిశ్రామికవేత్తలు ఈసభలో పాల్గొంటున్నారు.

శ్రీ గోపాలన్ ఆ సభలో ప్రసంగిస్తూ న్యాయమైన జీతాలు, భత్యాలు, బోనసు విషయంలో దీర్ఘకాల ఉమ్మడి ఒప్పందాలను ప్రోత్సహించడమే ప్రభుత్వ అభిమతమన్నారు. కార్మికులకు, యజమానులకు వచ్చే తగాదాలను పరిష్కరించడంకోసం సంయుక్త సలహా సంఘాలను త్రిపక్ష సమితులను ఉపయోగించడం, ఉద్యోగుల ప్రతినిధులతోసహా మేనేజింగు సమితులను ప్రతిపరిశ్రమకు ఏర్పాటు చేయడం తమ విధానం అన్నారు.

ఈ కృషిలో ప్రభుత్వంలో సహకరించ వలసిందనీ, పారిశ్రామిక కార్యక్రమాన్ని అమలుజరపడానికి తోడ్పడవలసిందనీ, ఈ విషయంలో రాజకీయపార్టీ విభేదాలను పెట్టుకొనవద్దనీ ఆయన వారికి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం తమ తన్నంతలో అప్పులిచ్చి సహాయం చేయడమే కాకుండా, లైసెన్సులు ఇప్పించడంలోనూ, యంత్రాల దిగుమతికి విదేశీమారకాన్ని సంపాదించడంలోనూ, అవసరమైన చోట సాంకేతిక నిపుణులను సరఫరా చేయడంలోనూ, పరిశ్రమలకు స్థలం, నీరు, విద్యుచ్ఛక్తి వనరులు సమకూర్చుటంలోను తోడ్పడగలదనికూడ ఆయన చెప్పారు. రాష్ట్ర పరిశ్రమాభివృద్ధి విషయంలో ప్రభుత్వం ప్రయివేటు రంగంనుంచి చాలా సహకారాన్ని ఆశిస్తున్నదన్నారు.

ఇటీవల కైనిటాల్‌లో జరిగిన కార్మిక సమావేశంలో కాల్లు కేంద్ర కార్మిక సంఘాలూ ఆమోదించిన ప్రకటన నిబంధనావళిని పరిశ్రమ యజమానులు గుర్తుంచుకోవాలని శ్రీ గోపాలన్ చెప్పారు. కార్మిక యజమాని సామరస్య విషయంలో ఆ మహాసభ రూపొందించిన నిబంధనలను యజమానులు అమలు జరపాలని ఆయన కోరారు.

పరిశ్రమలు నెలకొల్పడానికి వాటిని పెంపొందించడానికి అవసరమైన అంచనాలను సమకూర్చడం తయారు చేయించాలని, రాష్ట్రంలో ఒక ఉత్పత్తి సమితిని పరిశ్రమాభివృద్ధిని స్థాపించాలని ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు.

ఖనిజాలుగల యినుము, మన్ను, గ్రాఫైట్, మన్నపురాళ్లు, అడవి సంపద అయిన కలప, జీడిగుడ వగైరాల విషయంలో కేరళలో అపార సంపద వుందని అంతా అంటూ వుంటారు. కాని ఈ సమాజ సంపద ఎంతెంత ఎక్కడెక్కడ వున్నదీ అన్న విషయంలో తగు భోగట్టా లేదు. అందుకని లక్షణమే వీటిని గురించిన భోగట్టా సేకరిస్తే ఏయే పరిశ్రమలను ఎక్కడెక్కడ నెలకొల్పితే లాభ సాటిగా వుంటుందో తేలుతుంది అని శ్రీ గోపాలన్ చెప్పారు.

పరిశ్రమాభివృద్ధి సమితిని నెలకొల్పితే అది రాష్ట్రంలో పరిశ్రమాభివృద్ధికి ఏంచేయాలో సలహా ఇస్తూ వుంటుంది. ఇలాంటి సమితిని నెలకొల్పాలనే ఆలోచన కొద్దికాలంగా వుంది. ఈ సమితిలో పారిశ్రామికులు కార్మికులు, సాంకేతిక నిపుణుల ప్రతినిధులు తప్పకుండా వుంటే బాగుంటుందని కూడా వుంది. వీటివివరాలను గురించి ఇంకా ఆలోచించవలసి వుంది అని శ్రీ గోపాలన్ చెప్పారు.

ఉత్పత్తి సమితిగురించి చెప్పుతూ కేరళలో పరిశ్రమలను పెంపొందించడమే కాక ఉత్పత్తిని కూడా సాధ్యమైనంతవరకు ఎక్కువ చేయవలసిన అవసరం వుందని ఆయన అన్నారు. అందుకని పరిశ్రమలలో అధికోత్పత్తిని ప్రోత్సహించడంకోసం ఈ సమితిని ఏర్పరచాలని సంకల్పించామన్నారు.

ప్రజాస్వామ్య పాలనలో విపక్ష అనుచితం

డాక్టర్ హృదయనాథ కుంజ్రూ ప్రసంగం

అహమ్మదాబాద్, సెప్టెంబరు 14

దేశంలోని వివిధరాష్ట్రాలలో వివిధ పార్టీలు పరిపాలించుతున్నప్పుడు ఉదయించే క్లిష్టసమస్యలను పరిష్కరించడానికి పరిపక్వమైన ప్రజాస్వామ్య పద్ధతులను రూపొందించుకోవలసిన అవసరం ఎంతైనా వుందని పార్లమెంటు సభ్యుడు డాక్టర్ హృదయనాథ్ కుంజ్రూ నేడిక్కడ నొక్కి వక్కాణించారు.

హైదరాబాద్‌లో రాజీనామాల్ర్ర కళాశాలలో డాక్టర్ కుంజ్రూ ప్రసంగిస్తూ ఈ నూతన సమస్యకు పరిష్కారమైన శాశ్వత పరిష్కారమార్గాన్ని మనం కనుగొనకపోతే ప్రజాస్వామ్యం దెబ్బతింటుందని హెచ్చరిక చేశారు.

మనదేశంలో రెండో జనరల్ ఎన్నికల అనంతరం ముఖ్యంగా కేరళలో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడిన తరువాత గల పరిస్థితులను గురించి డాక్టర్ కుంజ్రూ ప్రస్తావించారు.

ఒరిస్సాలో కూడా కాంగ్రెసేతర ప్రభుత్వం స్థాపించ బడటానికి అవకాశం గలదంటూ - వివిధరాష్ట్రాల్లో వివిధ పార్టీలకు చెందినవారు పరిపాలన సాగించుతున్న పక్షంలో కేంద్ర ప్రభుత్వం పని అంత సులభంగా వుండేది కాదని డాక్టరు కుంజ్రూ అన్నారు.

ఈ యేడాది ఆరంభంలో ఒరిస్సాలో ఏర్పడిన రాజకీయ ప్రతిష్టంభనను గురించి, దానిని పరిష్కరించడానికి గవర్నర్ తీసుకొన్న చర్యలను గురించి కూడా ఆయన ప్రస్తావించారు. భారత దేశంలో ప్రజాస్వామ్యం చక్కగా వర్ధిల్లాలంటే ఇలాంటి సమస్యలు ఉదయించినప్పుడు సరియైన ప్రజాస్వామ్య పద్ధతులను అనుసరించ వలసి వుంటుందన్నారు.

ఒరిస్సాలో పరిస్థితినిగురించి డాక్టర్ కుంజ్రూ మాట్లాడుతూ యిలా అన్నారు:

ఒరిస్సాలో ఏకోవిధంగా అధికారాన్ని అంటిపెట్టుకొని వుండాలనే భావం తమకొంతమాత్రం లేదని కాంగ్రెసు అధిష్టానవర్గం ప్రజలకు నచ్చచెప్పవలసినది అందుకోసమే అక్కడ కాంగ్రెసు మంత్రివర్గం తన రాజీనామాను గవర్నరుకు దాఖలుచేసింది. కాని ఆ రాజీనామాను గవర్నరు అంగీకరించడంతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి తమకు అవసరమైన బలం వున్నదేమో చూపెట్టమని ఇతర పార్టీలవారిని అడిగాడు. అంతకుముందున్న మంత్రివర్గంఇచ్చిన రాజీనామాను అంగీకరించకుండా, అసెంబ్లీలో అధికారంలో వుండగానే ఇతర పార్టీలను ఆహ్వానించిన ఉదాహరణను నే చెబుతాను. అలా గవర్నరు చేయడం ప్రజాస్వామ్య పద్ధతి అనిపించుకోదు. కాంగ్రెసు మంత్రివర్గం యిచ్చిన రాజీనామాను గవర్నర్ అంగీకరించి నప్పుడు ప్రజలు ఆయన నిజాయితీని విశ్వసించేవారు రాజ్యాంగం సరిగా అమలు జరుగుతున్నదనీ, సరియైన ప్రజాస్వామ్య పద్ధతులు అనుసరించబడుతున్నాయనీ నమ్మకం వుండేది

రాజకీయస్వలాభం చూసుకోవడం కంటే ప్రజల్లో ప్రజాస్వామ్యంపై విశ్వాసం పెరగేటట్లు చేయడం అవసరమని డాక్టర్ కుంజ్రూ అన్నారు:

అందువలన ఈ విషయాన్ని గురించి దేశంలోని నాయకులు శాంతంగా, నిష్పక్షపాతంగా ఆలోచించి, ఒరిస్సాలో ఏర్పడిన పరిస్థితులాంటివి జరిగినప్పుడు అనుసరించవలసిన పద్ధతులను రూపొందించడం అవసరం.

అనంతపురం జిల్లానుంచి వ్యవసాయకూలీల వలస

అనంతపురం, సెప్టెంబరు 14

అనంతపురంజిల్లా వ్యవసాయ కూలీసంఘం కార్యదర్శి పూలకుంట సంజీవులు ఇలా తెలియజేస్తున్నారు.

అనంతపురం జిల్లాలో వ్యవసాయ కూలీల పరిస్థితి దారుణంగా వుంది గత సంవత్సరం వంటలులేనందున యీ తూరి పస్టాలు పొత్తిగా లేనందున గుత్తి తాలూకానుండి వ్యవసాయకూలీలు ఇతర జిల్లాలకు వలసపోతున్నారు. ఉరవకొండ ఫోర్కా నేల్ల మడుగు 10 మందీ, కాలు, మాళాపురం నుండి 70 మంది విడపనక్కలు, కొట్టాలపల్లెల నుండి 150 మందీ, కరుకుముక్కల విడపనక్కలు నుండి 800 మంది, బళ్ళారి హాస్టేటకు వలసలు పోయినారు లక్ష్మణపల్లె, నొచ్చేపల్లి, తాండపాడు, యంగటాంపల్లి, గుర్రంపాడు, ఓబుళాపురం, మైదాపురం గ్రామాలనుండి నూర్లమంది వలస పోతున్నారు.

క్రిత సంవత్సరం ప్రభుత్వం జిల్లాలో శిస్తురిమిషన్ ప్రకటించిన గ్రామాలు దాదాపు 880. ఈ గ్రామాలలో పంటలు పండలేదని ఒప్పుకున్న ప్రభుత్వం ఇస్తున్న వ్యవసాయ కూలీలు, నేటివరకూ ఎలా తేవిస్తారో అర్థంచేసుకోలేదా? సంవత్సరానికియే 3,4 నెలలో కూలికర్గజీవనం చేసే కూలీలు గత సంవత్సరం నుండీ నేటిదాకా యలా జీవిస్తారు? అందుకు ప్రభుత్వం కూలీలకు సాయపడక పోయినట్టయితే జిల్లాలోని 8 లక్షల 40 వేల మంది కూలీలు త్వరలో వలసపోవడమా, దాపడమో తప్ప మరొకమార్గంలేదు.

అంతేకాక పంటలు ఎ